




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 75 | కర్నూలు | మంగళవారం 08 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## 26 మంది నక్సలైట్లు లొంగుబాటు




దంతేవాడ:ఏప్రిల్ 7(శ్రీచక్ర) ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ తగిలింది. వచ్చే ఏడాది మార్చిలోగా దేశంలో మావో యిస్టులను పూర్తిగా ఏరివేస్తామని కేంద్ర హోం శాఖ అమిత్‌షా పదేపదే చేస్తున్న హెచ్చరికలు, రాష్ట్ర ప్రభుత్వ పునరావాసాల చర్యలతో దంతేవాడలో 26 మంది మావో యిస్టులు సోమవారంనాడు లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో రివార్డులు ప్రకటించిన పలువురు మావోయిస్టులు కూడా ఉన్నారు.కొద్ది నెలలుగా భద్రతా బలగాలకు, నక్సల్స్‌కు మధ్య పలు ఎన్‌కౌంటర్లు చోటుచేసుకున్నాయి. అయితే క్రమంగా నక్సల్స్‌లో మార్పు కనిపిస్తోంది. లొంగిపోవడానికి ఐచ్ఛికంగా ముందుకు వస్తున్నారు. తాజాగా 26 మంది నక్సలైట్లు లొంగిపోవడంపై దంతేవాడ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ, పోలీస్ సీనియర్ అధికారులు, సీఆర్‌పీఎఫ్ లొంగిపోయినట్టు చెప్పారు. అడవుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అంతర్గత విభేదాలు, మావోయిస్టు సిద్ధాంతాలపై భ్రమలు తొలగిపోవడం వంటివి ఇందుకు కారణాలుగా వారు చెప్పినట్టు తెలిపారు. లొంగిపోయిన వారంతా జన్మిలీషియా, రివల్యూషనరీ పార్టీ కమిటీ (ఆర్‌సీసీ), మావోయిస్ట్ జనతన సర్కార్ విభాగాలు, దండకారణ్య ఆదివాసి కిసాన్ మజ్దూర్ సంఘటన్ (డీఏకేఎంఎస్), చేతనా నాట్యమండలి (సీఎన్‌ఎం)కి చెందిన వారని వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులలో రాజేష్ కశ్యప్‌పై రూ.3 లక్షలు, కోసా మాద్వీపై రూ.1, ఛోటు కుంజంపై రూ.50 వేలు రివార్డు ఉందని అధికారులు తెలిపారు

# అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు

**200 ఎకరాల్లో ఏర్పాటుకు యత్నం**
**ప్రతి నియోజకవర్గంలో వందపడకల ఆస్పత్రి**
**ప్రజల హెల్త్ వివరాలతో డిజిటల్ కార్డులు**
**జూన్ 15నకుప్పంలో ప్రారంభం**
**హెల్త్‌పై సిఎం చంద్రబాబు వివరణ**

అమరావతి,ఏప్రిల్7:(శ్రీచక్ర) అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (ప్రకటించారు. రాజధాని అవసరాలతో పాటు,రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రులు నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం.. ప్రస్తుతం పైలట్‌గా డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్ ను కుప్పంలో చేశాం.. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం.. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డ్స్ తయారు చేస్తాం.. త్వరలో పిల్లల హెల్త్ రికార్డు లను కూడా డిజిటల్ లాకర్ లో పెడతాం.. ఏపీలో అందరికీ ఐడీ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో సీఎం మాట్లాడుతూ.. ఏపీలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఏపీలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు- వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడంలేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో 100 - 300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో దయాబెటీ-స్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సీఎం అన్నారు. ఎన్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు.8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లు ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అని అన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని.. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటున్నార అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఏపీలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం,



సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు. టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు. ఇటీవలే ఏఐతో కూడిన న్యూట్రిషనల్ యాప్ తయారు చేశామని.. యాప్‌కు స్కోచ్ అవార్డు కూడా వచ్చిందని తలెపారు. ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారన్నారు. పొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్ దూరంగా ఉంటే మంచిదన్నారు. మిల్లెట్స్, బ్రౌన్ రైస్ ఎక్కువగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పంజాబ్ క్యాన్సర్ క్యాపిటల్ అయిందని.. దీని కౌంటర్ కోసం నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. ఫుడ్ యాజ్ ఏ మెడిసిన్.. కిచెన్ యాజ్ ఏ ఫార్మసీ అని.. దీని వల్ల ప్రభుత్వ బడ్జెట్ కూడా తగ్గుతుందన్నారు.

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

**మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్**

అమరావతి, ఏప్రిల్7(శ్రీచక్ర) : మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సంద్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులబంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు



ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండెళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తాన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన (మిగతా 8లో )

# గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

**గత ఐదేళ్లలో కనీసం రోడ్లను కూడా వేయలేదు**
**చంద్రబాబును కోరిన వెంటనే 49కోట్లు విడుదల**
**అడవితల్లి బాట కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం**

విశాఖపట్టణం,ఏప్రిల్7(శ్రీచక్ర) : గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం తోణం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు.




ఇకపోతే అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడనున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించారు.

# ఆర్థికవృద్ధిరేటులో రెండోస్థానం

**అధికారులను అభినందించిన సిఎం బాబు**

అమరావతి,ఏప్రిల్ 7(శ్రీచక్ర) ఆర్థిక వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో నిలవడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌ను, అధికారులను అభినందించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడినందుకు ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్థిక,ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులను సోమవారం సచివాలయంలో ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లా పర్యటనలో ఉన్న ఆర్థిక శాఖా మంత్రి ముఖ్యమంత్రితో భేటీకి హాజరు కాలేకపోగా... తనను కలిసిన రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, పలువురు ఆర్థిక శాఖ, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు అందించారు.



# ఆక్వా రైతులు ఆందోళన చెందొద్దు

**అమెరికా సుంకాలతో కుంగిపోవద్దు**
**దేశీయంగా ఆక్వా వినియోగంపై విస్తృత ప్రచారం**
**ఉత్పత్తి దారులకు భరోసా ఇచ్చిన మంత్రి అచ్చన్న**




విజయవాడ,ఏప్రిల్ 7(శ్రీచక్ర) : ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్ మెంట్ మరియు ఫిషరీస్ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆక్వారంగంలో రైతులు, సీడ్, ఫీడ్ వ్యాపారులు, ఎక్స్ పోర్టర్స్ ఈ నాలుగు రంగాలు అతి కీలకమని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో నాలుగు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అమెరికా దిగుమతి సుంకాలను పెంచిన నేపథ్యంలో రైతులు, ఆక్వారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో విజయవాడలోని ఓ ప్రైవేటు- హోటల్ లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా, స్వదేశీ వినియోగం పెంచేలా పౌల్ట్రీ నెక్ తరహాలో ఆక్వా రంగంలోనూ రొయ్యి ఉత్పత్తుదారులతో ఓ కమిటీ- వేసేందుకు ఆలోచన చేస్తున్నామని మంత్రితెలిపారు. అమెరికా సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆదాయంలో మత్స్య రంగం కీలకభూమిక పోషిస్తోందని... మన దేశం నుంచి అమెరికా వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై 26 శాతం దిగుమతి సుంకం అమెరికా ప్రభుత్వం విధించడం కలవరపాటుకు గురిచేస్తోందని మంత్రి అన్నారు. ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచేందుకు వీలుగా ఇప్పటికే విద్యుత్తు సబ్సిడీ ప్రకటించిందని, ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 పైసలకే అందించనున్నట్లు తెలిపారు.

# సంపాదకీయం

## ట్రంప్ దూకుడుకు కళ్లెం పడేనా

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి వ్యతిరేకంగా అమెరికావ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లోని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో ఉద్యమించారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో ర్యాలీలు నిర్వహించి, ట్రంప్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిపక్షానికి ఇది అతిపెద్ద నిరసన ప్రదర్శనగా మారింది. టారీఫ్ పేరుతో ప్రపంచ దేశాలను ట్రంప్ భయపెడుతున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ చర్యల వల్ల అమెరికాకి కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకునే ప్రమాదం కనిపిస్తోంది. ఇందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ మద్దతుదారులు, అనుభవజ్ఞులు, ఎన్నికల సంస్కరణ కార్యకర్తలు సహా 150కి పైగా సంస్థల మద్దతుతో మొత్తం 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో ఈ హ్యాండ్స్ ఆఫ్ ర్యాలీలు జరిగాయి. అనేక చోట్ల ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. కాగా నిరసనకారులు శాంతియుత ఆందోళనలు చేపట్టడంతో ఎలాంటి అరెస్టు జరగలేదు. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, వలసలు, ఆర్థిక వ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను విమర్శించడానికి నేషనల్ మాల్ అండ్ మిడ్టౌన్ మానహట్టన్ నుంచి బోస్టన్ కామన్, వివిధ రాష్ట్ర క్యాపిటల్స్ వరకు వేలాది మంది నిరసనకారులు అమెరికా అంతటా గుమిగూడారు. సియాటెల్లో నగరంలోని ప్రఖ్యాత స్పేస్ నీడిల్ సమీపంలో నిరసనకారులు "నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ట్రంప్ సలహాదారు, టెస్లా, స్పేస్ఎక్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కొత్తగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డీఓజీ) చీఫ్గా ప్రభుత్వ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. తన పని పన్ను చెల్లింపుదారులకు కోట్లాది రూపాయలు ఆదా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆయన చర్యలతో చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇది చర్చకు దారితీసింది. నేషనల్ మాల్ ర్యాలీలో హ్యూమన్ రైట్స్ క్యాంపెయిన్ అధ్యక్షుడు కెల్లీ రాబిన్సన్ ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్కు చెందిన పలువురు డెమొక్రటిక్ సభ్యులు కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు."మనం చూస్తున్న దాడులు కేవలం రాజకీయమైనవి కావు - అవి వ్యక్తిగతమైనవి. వారు మా పుస్తకాలను నిషేధించడానికి, హెచ్ఐవి నివారణ నిధులను తగ్గించడానికి, మా వైద్యులు, మా ఉపాధ్యాయులు, మా కుటుంబాలు, మా జీవితాలను నేరపూరితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు," అని కెల్లీ రాబిన్సన్ అన్నారు.లో నిరసనకారులు "ప్రజాస్వామ్యాన్ని నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)", "సామాజిక భద్రత నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)," వంటి బోర్డులను ప్రదర్శించారు. కొలంబస్లోని స్టేట్ హౌస్లో గుమిగూడిన వందలాది మందిలో ఒహాయోలోని డెలావేర్ కౌంటీకి చెందిన 66 ఏళ్ల రిటైర్డ్ రోజర్ బ్రూమ్ కూడా ఉన్నాడు. తాను ఒకప్పుడు రీగన్ రిపబ్లికన్గా గుర్తింపు తెచ్చుకున్నానని, కానీ ఆ తర్వాత ట్రంప్ పట్ల విరక్తి చెందానని చెప్పారు."ఆయన ఈ దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది కేవలం ఫిర్యాదుల పరిపాలన మాత్రమే," అని బ్రూమ్ అన్నారు. న్యూయార్క్ పెయింటర్ షైనా కెస్నర్ (43) మాన్హాటన్ నడిబొడ్డున కవాతు చేస్తున్న ఒక గుంపులో చేరి నిరసన తెలిపారు. "నేను చాలా కోపంగా ఉన్నాను. తెల్లజాతి రేపిస్టుల గుంపు మన దేశాన్ని శాసిస్తోంది. అది సరైనది కాదు," అని అన్నారు. ఫ్లోరిడాలోని జూపిటర్లో జరుగుతున్న సీనియర్ క్లబ్ చాంపియన్షిప్లో డొనాల్డ్ ట్రంప్ పాల్గొనగా పామ్ బీచ్ గార్డెన్స్లో వందలాది మంది నిరసనకారులు గుమిగూడి నిరసనలు తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది: అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత, మెడికేర్ను ఆయన ఎల్లప్పుడూ పరిరక్షిస్తారు. ఇంతలో, డెమొక్రాట్ల వైఖరి అక్రమ విదేశీయులకు సామాజిక భద్రత, మెడికేర్ ప్రయోజనాలను ఇస్తోంది. ఇది ఈ కార్యక్రమాలను దివాళా తీస్తుంది. అమెరికన్ సీనియర్లను అణచివేస్తుంది," అని వైట్ హౌస్ చెప్పుకొచ్చింది. మరో వైపు ట్రంప్ టారిఫ్‌ల మోతకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మరోవైపు అమెరికాలోనూ ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం ఉందని ఆదేశ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. టారిఫ్ ప్రభావంతో ఇరాన్ కరెన్సీ, ఇరానియన్ రియాల్ , మళ్లీ భారీ పతనాన్ని చవిచూసింది. ఒక అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రియాల్ విలువ 10,43,000కి చేరుకుని చరిత్రలో అత్యంత కనిష్ఠ స్థాయిని తాకింది. ఈ సంక్షోభం నేపథ్యంలో రానున్న రోజుల్లో దీని విలువ ఎంతమేరకు తగ్గుతుందన్నది అనిశ్చితంగా మారింది. టెహ్రాన్‌లోని ఫెర్దౌసీ వీధి, దేశంలో కరెన్సీ మారక కేంద్రంగా ఉన్నప్పటికీ, అనేక మంది వ్యాపారులు నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు. రియాల్ పతనం వల్ల ఇరాన్‌లో ద్రవ్యోల్బణం 40% దాటింది. ఆహార ధరలు కొన్ని సందర్భాల్లో 100% వరకు పెరిగాయి. సామాన్య ప్రజలు తమ ఆదాయాన్ని డాలర్లు, బంగారం వంటి సురక్షిత ఆస్తుల్లోకి మార్చడం వల్ల రియాల్‌పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేయకపోతే, ఈ సంక్షోభం తీవ్రతరమై ఆర్థిక స్థిరత్వం మరింత దెబ్బతింటుంది. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉంది, లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది.

# ప్రగతి పనులను వేగవంతం చేయండి

**రహదారుల పనుల్లో జాప్యం చేయొద్దు**
**పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**
**తాగునీటి సరఫరా మరింత మెరుగుపరచండి**
**నగరపాలక అధికారుల సమీక్ష మంత్రి టీ.జీ. భరత్**



కర్నూలు, ఏప్రిల్ 7 (శ్రీచక్ర): నగరంలో ప్రగతి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీ.జీ. భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు, అన్ని విభాగాల అధికారులతో నగరాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు సంబంధించి రహదారుల నిర్మాణ పనుల్లో జాప్యం చేయొద్దని పేర్కొన్నారు. రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ ఒడ్డున బండ్ రోడ్డు, మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ, రెండోవ పోలీసు పటాలం నందు బైపాస్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పాతబస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, వినాయక ఘాట్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగిస్తూ, రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లను తొలగించాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ కూడలి అభివృద్ధి చేయాలని, స్కాడ వ్యవస్థ పటిష్టంగా నిర్వహించాలని, స్పీడ్ బ్రేకర్లకు వాహనదారులు గుర్తించేలా రంగులు వేయాలని సూచించారు. తాగునీటి సరఫరా రాత్రివేళల్లో కాకుండా, సాధ్యమైనంత వరకు పగటిపూటే సరఫరా చేయాలని ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో సైతం తాగునీటిని అందించాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాపై ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు. పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. శంకుస్థాపనలు చేసిన రహదారులు, మురుగు కాలువలు, మరుగుదొడ్లు వంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. దోమల సమస్య పరిష్కరించాలని, కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, 107 బహిరంగ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, తమ ఫ్యాక్టరీ నుండి హైపో ద్రావణం ఉచితంగా అందజేస్తున్నామని, వాటి ద్వారా దోమల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకట లక్ష్మి, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, వెటర్నరీ డాక్టర్ మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను ఆహారంలో తీసుకోవాలి

**కూరగాయలను పంపిణీ చేసిన సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ**




కర్నూలు, ఏప్రిల్ 7 (శ్రీచక్ర): ప్రతి ఒక్కరూ పండ్లు, ఆకుకూరలు, కూరగాయలను ఆహారంలో తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. సోమవారం నగరంలోని గాయత్రి ఎస్టేట్లో ఉన్న శ్రీ గురుదత్త పాలి క్లినిక్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు ఆయన పండ్లు ,ఆకుకూరలు, కూరగాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ 1948వ సంవత్సరంలో స్విట్జర్లాండ్ లోని జెనీవాలో వరల్డ్ హెల్త్ అసెంబ్లీ సమావేశం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ ఏడవ తేదీ విశ్వ మానవాళికి ఉపయోగపడే విధంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భవించిందని వివరించారు .ఈ సంస్థ ప్రపంచంలోని అన్ని దేశాలలో ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా పనిచేస్తుందని వివరించారు. ఈ సంస్థ ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తుందని ,ఈ ఏడాది తల్లి పిల్లలు, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం నినాదం తీసుకుందని వివరించారు. ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు, మానవతావాదులు సమాజంలోని నిరుపేదల ఆరోగ్యం ,అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఎంతో ఉందని వివరించారు. సమాజంలో పేదలు ఎంతోమంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అలాంటివారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇందులో భాగంగానే ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిరుపేదలు ఆరోగ్యంగా జీవించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేసేందుకు వీలుగా పేదలకు పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు పంపిణీ చేసినట్లు వివరించారు. వీటిని తినడం వల్ల వాటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా అరికడతాయని వివరించారు. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఎండ వేడిమికి గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అలాగే కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నీళ్ల విరోచనాలు, టైఫాయిడ్, పసరికలు వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ,దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పరిశుభ్రమైన నీటిని, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం మంచిదని వివరించారు. మారిన జీవనశైలి వల్ల ప్రస్తుతం సరైన వ్యాయామం లేకపోవడంతో మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయని ,వీటిని రాకుండా ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని వివరించారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తలచుకొంటే.. 50 లక్షల మంది వాల్మీకి బోయల బ్రతుకులు బాగుపడుతాయి



**-రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న..**

మంత్రాలయం, ఏప్రిల్ 7(శ్రీచక్ర) :రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తలచుకొంటే 50 లక్షల మంది వాల్మీక బోయల బ్రతుకులు బాగుపడుతాయని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న అన్నారు. సోమవారం స్వగృహంలో వాల్మీకి బోయ యువ నాయకులు గాజులదిన్నె పోతులపాడు నాగరాజు, గంజలి పూర్ణ నాయుడు, వెంకటేష్, దత్త, మల్లేష్, శివ మొదలగు వాల్మీకి బోయ యువ నాయకులు లక్ష్మణ్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది వాల్మీకి బోయలు ఉన్నామని, మేము ప్రత్యక్షంగా గత 40 సంవత్సరాలుగా గద్దెనెక్కిన ప్రతి ప్రభుత్వం పై పోరాటం చేశామని రాష్ట్రవ్యాప్తంగా సభలు సమావేశాలు ఏర్పాటు చేశామని అన్ని ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చామని ఎట్టకేలకు రాష్ట్ర అసెంబ్లీలో వాల్మీకుల ఎస్టీ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో వాల్మీకుల ఎస్టీ బిల్లు పెండింగ్లో ఉందని ఇంతకు ముందున్న రాష్ట్ర ప్రభుత్వాలు బోయల ఎస్టీ బిల్లును నెగ్లెట్ చేస్తూ వచ్చాయని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉంది కనుక రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి వాల్మీకి బోయల ఎస్టీ బిల్లును కేంద్ర ఉభయసభల్లో ఆమోదించే విధంగా తగిన కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె పవన్ కళ్యాణ్ తలచుకుంటే 50 లక్షల మంది వాల్మీకి బోయల బ్రతుకులు బాగుపడతాయని మీడియా ద్వారా పవన్ కళ్యాణ్ గారికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం దేశ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎనలేని గౌరవ మర్యాదలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి ఏర్పడడానికి కారణం రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి రావడం కి కారణం పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ కింగ్ మేకర్ గా అవతరించాడన్నారు. ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోది తో ఆంధ్రప్రదేశ్లో ఉన్న వాల్మీకి బోయల స్థితిగతుల గురించి వివరించి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఒక్క మాట చెబితే చాలు. ఆంధ్రప్రదేశ్లోని 50 లక్షల మంది వాల్మీకి బోయల స్థితిగతులు బాగుపడుతాయని తెలిపారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు హయాంలోనే రాష్ట్ర అసెంబ్లీలో వాల్మీకి బోయల ఎస్టి బిల్ పాస్ చేసి కేంద్రానికి పంపారు గనుక, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చొరవ తీసుకొని వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో పాస్ అయ్యే విధంగా కృషి చేయాలని మీడియా ద్వారా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను త్వరలో కలిసి ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 50 లక్షల మంది వాల్మీకి బోయల స్థితిగతుల గురించి వివరిస్తామని వాల్మీకి బోయలకు తప్పకుండా ఆయన న్యాయం చేస్తారని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ, రాష్ట్ర అధ్యక్షులు, మంత్రాల నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ లక్ష్మన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతకుముందే రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తోను, ప్రస్తుత ఎమ్మెల్సీ కే నాగబాబు తోను చర్చించడం జరిగిందని లక్ష్మన్న తెలిపారు స్పందిస్తూ త్వరలో పవన్ కళ్యాణ్ తో భేటీ అవుదామని శ్రీ కె నాగబాబు హామీ ఇచ్చారన్నారు. ముఖ్యంగా వాల్మీకి బోయ యువ నాయకులు ముందుకు వచ్చి వాల్మీకి బోయ జాతి కొరకు పోరాటాలు ఉద్యమాలు చేయుటకు, త్యాగాలు చేయుటకు సిద్ధం కావాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు.

# కాటసాని రాంభూపాల్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు






కల్లూరు, ఏప్రిల్ 7 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా కల్లూరు మండలం కొంగనపాడు గ్రామంలో శ్రీరామనవమి పండుగ పురస్కరిం చుకొని భక్తుల రథోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ రథోత్సవానికి వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరు కావాల్సి ఉంది. అయితే కాటసాని రాంభూపాల్ రెడ్డిని రథోత్సవంలో పాల్గొనకుండా అడ్డుకునేందుకు కర్నూలు 4 వ పట్టణ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమని పోలీసులు అనవసరంగా అడ్డుకుంటున్నారని పార్టీ వర్గాల ఆరోపిస్తున్నాయి..ఇటువంటి చర్యలు ప్రజాస్వామానికి వ్యతిరేకంగా ఉన్నాయని ప్రభుత్వ యంత్రాగాని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని నేతలు ఆరోపిస్తున్నారు. అనంతరం మీడియాతో కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సీపీ నేతలను, కార్యకర్తలనుటార్గెట్‌చేసి దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

**న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి**






కర్నూలు, ఏప్రిల్ 7 (శ్రీచక్ర): ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కర్నూలులోని జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరిగింది. ఈ సందర్బంగా న్యాయమూర్తి మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజషన్ ప్రతి సంవత్సరనీ ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించిందని అన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా రోజు నడక, యోగ చేయాలనీ సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు భాదితుడు పోలీస్ లను సంప్రదిస్తే వారికి నష్టపరిహారం ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. డాక్టర్ చంద్ర శేఖర్ మ్యాట్లాడుతూ ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే ఆ రోగం పెద్దది కాకుండా త్యరగా నయం చేయ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ విచంద్రశేఖర్,గైనకాలజిస్ట్ డాక్టర్ శృతి, కార్డియాలజిస్ట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి:డాక్టర్ చప్పిడి

రామచంద్రపురం, ఏప్రిల్ 7 (శ్రీచక్ర)ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఆహారం నియమాలు పాటించాలని వెనకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత మధుమేహ మరియు రక్త పోటు పరీక్షలు నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రపంచ ఆరోగ్య సంస్థ 1950 నుంచి ప్రతి సంవత్సరం ఈ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఆహారపు అలవాట్లు వ్యాయామము తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించాలని అలాగే ఎక్కువగా స్థూలకాయం వచ్చే అవకాశాలు మన భారతీయుల్లో ఎక్కువగా ఉంటుంది వచ్చే 20 ఏళ్లలో భారతీయుల్లో సుమారు 40 కోట్ల మంది స్థూలకాయం బారినపడే అవకాశం ఉందని కారణం మనం తినే జంక్ ఫుడ్స్ అయితేనే వ్యాయామ రహితంగా మనం ఉండటం అయితేనే ఇలా అనేక రకాల అజాగ్రత్త వల్ల అనారోగ్యానికి గురవుతాము అందుచేత ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని తద్వారా రక్త పోటు అలాగే గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువ గా వస్తాయని తెలిపారు కార్యక్రమంలో కోశాధికారి పద్మావతి, భవాని దుర్గ నాగమణి పాల్గొన్నారు.



## బారు అసోసియేషన్ అధ్యక్షులుగా గోపాలరావు122 ఓట్లు మెజారిటీతో గెలుపు పలువురు అభినందనలు ఘన సత్కారం






రామచంద్రపురం, ఏప్రిల్ 7( శ్రీచక్ర)రామచంద్రసపురం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఉండవల్లి గోపాలరావు గెలుపొందారు. ఈ మేరకు సోమవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికలకు సిఇవోగా టి ఎస్ ఎస్ చలపతి వ్యవహరించారు.ఒక సంవత్సరం పదవీకాల పరిమితిలో జరుగనున్న ఎన్నికల్లో ఆరు పదవులకు ద్విముఖపోటికి అభ్యర్థులు తలపడగా. వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షపదవికి అద్వకేట్లు మామిడిపల్లి వెంకట సుబ్బారావు,ఉండవిల్లి గోపాలరావు పోటిపడ్డారు. మొత్తం 164 ఓట్లుగాను 155 ఓట్లు పోల్వగా మూడు ఓట్లు చెల్లనిగా పరిగణించారు. వెంకట సుబ్బారావుకి కేవలం 15 ఓట్లు రాగా గోపాలరావుక 137ఓట్లపడగా 122 మెజార్టీతో గెలుపొందారు అలాగేఉపాధ్యక్షలుగా గోవర్ధనం మల్లేశ్వర రావు55,జనరల్ సెక్రటరీగా బొడ్డు వరాహ నరసింహ మూర్తి,6 జాయింట్ సెక్రటరీగా ఎన్.వి.వి .శేషు కుమార్, పివీఎస్ జానకి లుపోటిపడగా వీరు ఇరువురికి చెరో 77 ఓట్లు రావడంతో ఇద్దరికి జాయింట్ సెక్రెటరీ పదవులు దక్కాయి.కోశాధికారిగా చింతపల్లి శ్రీనివాసరావు 69, ,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సాదేనారాయణ రావు11 మెజారిటీ తో గెలిపోందారు.ఇదిఇలా ఉండగా లేడి రిప్రజెంటేటివ్ గాఎల్. పి .కే .కుమారిని ఏకగ్రీవంగా ప్రకటించడం తెలిసిందే.దీంతో నూతనంగా ఏర్పడిన బార్ అసోసియేషన్ అధ్యక్ష ,ఉపాధ్యక్షులతో పాటు సభ్యులను పలువురు అభినందించి ఘనంగా సత్కరించారు.


## ఆరోగ్యమే మన సంపద :డాక్టర్ చప్పిడి




కాజులూరు, ఏప్రిల్ 7(శ్రీచక్ర)ఆరోగ్యమే మన సంపద అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆహార నియమాలు పాటిస్తూ మంచి ఆరోగ్యవంతులుగాజీవించాలని అంతకంటే మనం ఎన్ని కోట్లు సంపాదించిన మన ఆరోగ్యం చాలా ముఖ్యమని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మారావు క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు కాకినాడ రూరల్ తూరంగి అయ్యప్ప స్వామి గుడి నుంచి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ 106 గవర్నర్ వెంకీ గోవిందరాజు విశిష్ట అతిథిగా దక్షిణ భారత మల్టిపుల్ కౌన్సిల్ కోశాధికారి వనం శ్రీనివాసరావు గౌరవ అతిథిగా పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా గవర్నర్ గోవిందరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని మన క్లబ్ నుంచి అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తామని ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి మేము కృషి చేస్తామని తెలిపారు శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి ప్రయత్నించి మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని కోరారు కార్యక్రమంలో అలై పెంకె శివకుమార్ ఎంబివి సత్యనారాయణ విశ్వనాథ మాస్టారు కృష్ణవేణి డి సత్తిబాబు తేజ తెలగని వీరభద్రరావు,కిరణ్ కుమార్ కాకరపల్లి వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## హసన్ బాధలో భీమేశ్వర స్వామికి ఆవుపాలతో పశు పతాభిషేకం.

రామచంద్రపురం, ఏప్రిల్ 7(శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో పదవ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ అర్చకులు ఉండి వీరభద్ర శర్మ బ్రహ్మత్వంలో మాస శివరాత్రి భక్తులచే 108 లీటర్ల ఆవుపాలతో విశేషంగా ఆరోగ్య పాశుపతాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ విగ్రహ ప్రతిష్టాకారులు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు విజయ దంపతులు,చింతపల్లి సతీష్ - దేవి దంపతులు,వెంకట రత్నం దేవి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులందరూ కూడా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.పూజా కార్యక్రమాలు అనంతరం అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి వీర బద్రారావు, చోడిశెట్టి వీరభద్రరావు, బొల్లం సత్తిరాజు, చెక్కా తాతాజీ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుతంగా ఉండే రాజకీయాలు ఉండాలే తప్ప, కక్ష పూరితమైన రాజకీయాలను విడనాడాలి

**సమస్య ఏదైనా పేర్నాటి.శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరించుకుంటాం మాజీ జడ్పీటిసి ఉప్పల.ప్రసాద్ గౌడ్ వెల్లడి**



కోట ఏప్రిల్ 7 (శ్రీచక్ర) : గ్రామాల్లో శాంతియుతంగా ఉండే రాజకీయాలు ఉండాలే తప్ప కక్షపూరితమైన రాజకీయాలను విడనాడాలని కొత్తపట్నం పంచాయతీ ఉపసర్పంచ్,మాజీ జడ్పీటిసి ఉప్పల.ప్రసాద్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీ పరిధిలో ఉప్పల.ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర నాయకులు పేర్నాటి.శ్యాంప్రసాద్ రెడ్డి ముఖ్య అనుచరులు ఉప్పల.ప్రభాకర్ గౌడ్ గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయన అభిమానులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది.అనంతరం మాజీ జడ్పీటిసి ఉప్పల.ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ వైసీపీ సీనియర్ నాయకులు ఉప్పల.ప్రభాకర్ గౌడ్ కొన్ని అనివార్య కారణాలవల్ల గ్రామానికి దూరంగా ఉండడం జరిగిందని,ఈ మేరకు ఉప్పల.ప్రభాకర్ గౌడ్ ప్రస్తుతం గ్రామానికి రావడంతో ఆయన్ను అభిమానులందరూ ఆత్మీయంగా సన్మానించారని తెలిపారు.వైసిపి రాష్ట్ర నాయకులు పెర్నాటి.శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో శాంతియుతంగా ఉండే రాజకీయాలు చేస్తామే తప్ప ఎలాంటి విద్వేషాలకు గురి అయ్యే రాజకీయాలు చేయమని చెప్పారు.తమకు ఏ సమస్య వచ్చినా వైసీపీ రాష్ట్ర నాయకులు పేర్నాటి.శ్యాం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరించు కుంటామని గుర్తు చేశారు.గత ఎన్నో సంవత్సరాల నుండి శాంతియుతంగా అందరికీ న్యాయబద్ధంగా,ఇష్టపూరితంగా ఉండే రాజకీయాలు చేశామే తప్ప కక్షపూరితమైన రాజకీయాలు ఇప్పటివరకు చేయలేదన్నారు.ప్రస్తుతం మరికొందరు కక్షపూరితమైన రాజకీయాలు చేస్తున్నారని బాధా వ్యక్తం చేశారు.అంతేకాకుండా గ్రామాల్లో ఉండే ప్రజలు ఎవరికి వారు ఇష్టమైన నాయకులతో కలిసి ఉండడం తప్పుగా చిత్రీకరించకుండా అభావార్ధకమైన ఉద్దేశాలతో చూడకూడదన్నారు. గ్రామాల్లో శాంతియుతంగా ఉండే వాతావరణాన్ని తీసుకు రాగలిగితే ప్రజలందరూ సుభిక్షంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఉప్పల.ప్రభాకర్ గౌడ్,విన్నమాల.వెంకటాద్రి, తదితర వైసిపి నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యా బోధన శ్రీవివేకానంద ప్రత్యేకత!

**కరస్పాండెంట్ సరోజిని.ఘనంగా శ్రీవివేకానంద స్కూలు ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు చూపరులను ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాలు.చిన్నారుల విన్యాసాలుపైనా ఆహుతులు చప్పట్లు**










రామచంద్రపురం, ఏప్రిల్ 7(శ్రీచక్ర)విలువలతో కూడిన విద్యతోపాటు నేటి ఆధునిక విజ్ఞానాన్ని అందించాలన్న సంకల్పంతో తమ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని శ్రీ వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ బి ఎ ఎస్ సరోజినీ పేర్కొన్నారు. ఈ మేరకు రామచంద్రపురం పట్టణంలో శ్రీ వివేకానంద స్కూల్ ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు విజయ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పలువురు నేతలు , అదికారులు, హాజరయ్యారు.ఈసందర్బంగా కరస్పాండెంట్ సరోజిని మాట్లాడుతూ పట్టణంలో 2023 వ సంవత్సరంలో ప్రారంభించిన శ్రీ వివేకానంద స్కూల్ ఐదవ బ్రాంచ్ ని విజయవంతంగా నడుపుతూ విద్యార్థులకు అవసరమైన విద్యా భోధన కొనసాగిస్తున్నామరు . అన్నివిధాలా సహకరిస్తున్న పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు, శ్రేయోభిలాషులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేమన్నారు. ఈ ఏడాది 2025 వ విద్యాసంవత్సరం నుండి పసలపూడి శ్రీ సిటీ సమీపంలో ఆరవ నూతన బ్రాంచ్ ని ప్రభుత్వ అనుమతితో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు . విద్యార్థులకు ఏసీ క్యాంపస్, బస్సు సౌకర్యం తోపాటు హాస్టల్ వసతి సొంత భవనంలో కల్పిస్తున్నామనితెలియజేయుటకు సంతోషిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు ప్లే స్కూల్ నుండి పదవతరగతి వరకు విద్యార్థులకు అత్యుత్తమ విద్యా బోధన అందిస్తామని వినయ పూర్వకంగా తెలియజేశారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.హెచ్. శైలుష, అకడమిక్ డీన్- సి. హెచ్. వికాశా, చైర్మన్ సి. హెచ్. వెంకటేశ్వరరావులు తమకున్న కాకినిడలో ఇంద్రపాలెం మధురానగర్ , సామర్లకోట, రాయవరం, రామచంద్రపురం, పసలపూడి శ్రీ వివేకానంద బ్రాంచ్ లను విజయవంతంగా నడుపుతున్నారని అన్నారు. ఇంటరాక్టివ్ లెర్నింగ్ విధానాలతో ఆధునిక ప్రపంచంతో పోటీపడే విధంగా తాము అనుసరిస్తున్న విధానాలు చక్కగా ఉపయోగపడతాయని, కేంద్ర ప్రభుత్వం చే ప్రవేశపెట్టిన ఎన్సీ ఈఆర్టీ,ఒలింపియాడ్ ,నీట్ కోర్స్ లను 3 వ తరగతి నుండి 9వ తరగతి వరకు అమలుచేస్తున్నామని సరోజిని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్ర శేఖర్ మాట్లాడుతూ నిబద్ధత గల ప్రణాళికలతో స్కూలు కొనసాగించడంతోపాటు అన్ని సౌకర్యాలతో విద్యార్థులకు సొంత భవనంలో విద్యా బోధన చేయడం గర్వకారణంగా ఉందన్నారు. మరో అతిధి మున్సిపల్ చైర్ పర్సన్ గారంశెట్టి శ్రీదేవి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సకల సౌకర్యాలతో పాటు ఆధునిక విజ్ఞానంతో గలిగిన విద్యను అభ్యసించిన శ్రీ వివేకానంద స్కూల్ ప్రత్యేకతను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థిని విద్యార్థులతో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి, అదేవిధంగా ఇక్కడ చిన్నారులు వేధికపై చేసిన విన్యాసాలు సైతం ఆహుతులను చప్పట్లు కొట్టించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలపై ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారితోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యాన్ని అభినందించారు.

# దేశప్రజలకు సమానత్వం కల్పించడమే బిజెపి ప్రధాన లక్ష్యం!

**పార్టీ ఆవిర్భావం సందర్భంగా పల్లెల్లో రెపరెపలాడిన బిజెపి జెండాలు**
**మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల.**
**మోదీ సంక్షేమ ఫలాలు పల్లె పల్లెలకు చేరాలి**
**బిజెపి సీనియర్ నేత సలాది**









కాజులూరు, ఏప్రిల్ 7( శ్రీచక్ర)దేశంలో ప్రతి భారతీయునికి సమాన హక్కులు కల్పించి, కుల మత ప్రాంతీయ విభేదాలు లేకుండా అందరికీ సమానత్వం కల్పించడమే భారతీయ జనతా పార్టీ ముఖ్య ఉద్దేశం అని కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పేర్కొన్నారు . ఈ మేరకు ఆదివారం రాష్ట్ర, జిల్లా పార్టీ సూచనల మేరకు పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో పలుచోట్ల ఆయా పార్టీ శ్రేణులతో జండాఆవిష్కరణ కార్యక్రమం చేశారు.కాజులూరు మండలంలో 70 ,బూత్ స్థాయి,గ్రామ స్థాయిలో ప్రతీ కార్యకర్త ఇంటిపై బీజేపీ జెండాలు ఎగురవేసే చూచనలు చేసి,అనంతరం 8 గంటలకు బీజేపీ జెండా దిమ్మల వద్ద జెండాలు ఎగురవేసే కార్యక్రమం నిర్వహించారు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలు ఉదయం 9 గంటలనుండి కాజులూరు మండలం తణుకువాడ గ్రామంలో ప్రారంభమైంది. అత్యంత ప్రజాదరణతో గ్రామస్తులు సహకారంతో అనేకమంది కార్యకర్తలతో మంజేరు, కాజులూరు, కుయ్యేరు, జగన్నాథగిరి, అంద్రంగి, చేదువాడ, ఉప్పుమిల్లి, ,,గ్రామాల్లో దిగ్విజయంగా వైభవంగా బిజెపి జెండాలు ఆయా పార్టీ. శ్రేణులతో ఎగురవేసారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివాజీ మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు, మాననీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలియచెప్పిన సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్,, అందరి అభివృద్ధి కోసం అందరితో కలిసి, అందరి నమ్మకాన్ని చూరగొంటూ ప్రజలకు విశేష సేవలందిస్తున్న భారతీయ జనతా పార్టీలో మండల అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకుని ఈకార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, నేటికి 45వ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటున్న బిజెపి, దేశంలో ఎన్నో అసాధ్యాలను, ససాధ్యం చేసిందని, భారతదేశాన్ని ప్రపంచవ్యాప్త విశ్వ గురువుగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తుందనిఅన్నారు , బిజెపి సీనియర్ నేత సలాది వీరబాబు మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని వాటిని ప్రతి పల్లెకు చేరవేయవలసిన బాధ్యత మనపై ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కాజులూరు మండల అధ్యక్షులుగా శివాజీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మండలంలో బిజెపిని మరింతగా బలపరుస్తూ ఒక రేంజిలో ఆయన పార్టీ ప్రేమిస్తున్నారని శివాజీ చేస్తున్న కృషిని సందర్భంగా ఆయన అభినందించారు. మండలంలో పోలింగ్ బూత్ స్థాయి నుంచి ప్రతీ కార్యకర్తా దేశం కోసం ధర్మం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజీ, నియోజకవర్గ కన్వీనర్ దూడల శంకర్ నారాయణ, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రొక్కాల సత్తిబాబు, నియోజకవర్గ స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ దేవు పట్టాభి, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, మండల ఓబీసీ మోర్చా ఇన్చార్జి జక్కా శ్రీనివాసరావు, మండల ఎస్సీ మోర్చా ఇంచార్జ్ పినిపే సతీష్ చంద్ర, మండల యువ మోర్చా ఇన్చార్జ్ చోడిశెట్టి మృత్యుంజయ, 121వ పోలింగ్ బూత్ అధ్యక్షులు పుణ్యమంతుల నరేంద్ర, 120వ పోలింగ్ బూత్ అధ్యక్షులు పుణ్యవంతుల లోవ బాబు, గుండారపు శ్రీను,సలాది వీరబాబు, మునిషి ఏడుకొండలు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పెద్దలు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం 08 ఏప్రిల్ 2025

# పిఠాపురంలో కూటమి కుమ్ములాటలు

కాకినాడ, ఏప్రిల్ 7, పిఠాపురం కూటమి పార్టీల్లో ఏం జరుగుతోంది? డిప్యూటీ సీఎం పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ నియోజకవర్గంలో టీడీపీ పట్టు తప్పుతోందా? అక్కడ సోలో పవర్‌గా ఎదగడానికి జనసేన స్కెచ్ గీస్తోందా? అంటే పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయి.. పవన్ కోసం టీడీపీ నేత వర్మ 2024 ఎన్నికల్లో తన సీటు త్యాగం చేసారు. ఆ సమయంలోనే ఎమ్మెల్సీ సీటు పైన హామీ దక్కింది. అయితే, పది నెలలు పూర్తయినా ఎమ్మెల్సీగా అవకాశం రాలేదు. ఇక జనసేన సభలో నాగబాబు చేసిన కామెంట్స్ వర్మ మద్దతు దారులు, టీడీపీ శ్రేణులకు ఆగ్రహం తెప్పించాయి..పిఠాపురంలో వర్మకు చెక్ పెడుతున్నారా? నాగబాబు ఎమ్మెల్సీ హోదాలో పిఠాపురంలో ఎంట్రీ ఇచ్చి హడావుడి చేస్తుండటంతో టీడీపీ కేడర్‌లో ఈ సందేహం మొదలైంది. నాగబాబు పిఠాపురంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు. పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు ప్రాధాన్యత లేకుండా జనసేన నేతలు వ్యవహరిస్తున్న తీరు వర్మ టీడీపీ కేడర్ కు నచ్చటం లేదంట. దీంతో, పార్టీకి అనుకూలంగా కాకుండా జై వర్మ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. నాగబాబు పర్యటన సమయంలో వర్మ మద్దతు దారుల నినాదాలకు కౌంటర్‌గా జనసేన కేడర్ జై జనసేన అంటూ నినాదాలు చేసారు. పిఠాపురం కేంద్రంగా రోజు రోజుకీ ముదురుతున్న ఈ వివాదం ఇప్పుడు రెండు పార్టీల శ్రేణులకు అంతు పట్టకుండా తయారైందంట.ఇటీవల పిఠాపురంలో జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు చేసిన వ్యాఖ్యలతో రెండు పార్టీ శ్రేణుల మధ్య గ్యాప్ మరింత పెరిగింది. వర్మకు ఎమ్మెల్సీ ఇవ్వకుండా పవన్ సోదరుడు నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వటం.. మంత్రిగానూ ఛాన్స్ ఇవ్వాలని నిర్ణయించటం టీడీపీ కేడర్ కు ఆగ్రహం తెప్పిస్తోంది. పిఠాపురంలో పవన్ గెలుపులో వర్మ కీలక పాత్ర పోషించారు.ఎన్నికల తరువాత క్రమేణా వర్మ ? జనసేన శ్రేణుల మధ్య గ్యాప్ పెరుగుతోంది. స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు ఎవరైనా పవన్ విజయం వెనుక ఉన్నామని భ్రమ పడితే అది వారి ఖర్మ అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల పైన టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.ఇటీవల పిఠాపురం జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్‌తో టీడీపీ శ్రేణులు వాగ్వాదానికి దిగారు. వర్మకు ప్రాధాన్యత ఇవ్వకపోవటంపైన నిలదీసిన కార్యకర్తలు.. వర్మ చెబితేనే పవన్‌కు ఓటు వేసామని తేల్చి చెప్పారు. ఆ క్రమంలో వర్మ ను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలంటూ స్థానికులు కోరుతున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు ఎమ్మెల్సీ హోదాలో నాగబాబు రెండు రోజుల పాటు పిఠాపురంలో పర్యటనకు వచ్చారు. నియోజకవర్గం పెత్తనం తన సోదరుడు చేతిలో పెట్టేలా పవన్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.ఇక నుంచి పిఠాపురం బాధ్యతలు నాగబాబు చూస్తారని జనసేన వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఆ సెగ్మెంట్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతన నిర్మాణాలను నాగబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారు. త్వరలోనే నాగబాబు మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. నాగబాబు ఎంట్రీతో నియోజకవర్గంలో రెండు పార్టీల కేడర్ మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపించింది. జనసైనికులు పార్టీ నినాదాలతో హోరెత్తిస్తే, టీడీపీ శ్రేణులు వర్మ అనుకూల నినాదాలతో మోత మోగిస్తున్నాయి. ఆ క్రమంలో పిఠాపురం కేంద్రంగా వర్మ లక్ష్యంగా చోటు చేసుకునే రాజకీయంగా పై ఉత్కంఠ కొనసాగుతోంది.అలజడి జరిగింది నాగబాబు పర్యటనలోనే అయినా, టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది మాత్రం ఆయన కాదు. అయితే ఫిర్యాదు చేసిన జనసేన నేత పేరు కూడా నాగబాబే కావడంతో అత్యుత్సాహంతో కథనాలు వండి వారుస్తోంది. టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు అందింది వాస్తవమే, అయితే ఫిర్యాదు చేసింది ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కాదు, మొయిళ్ల నాగబాబు. ఆయన కూడా జనసేన నాయకుడే. ఆయన ఎవరిపై కేసు పెట్టారనేదే ఇప్పుడు అసలు ప్రశ్న. ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు టీడీపీ నేతలేనా, లేక పసుకు కండువాల ముసుగులో ఉన్న అల్లరి మూకలా..? పోలీస్ విచారణలో తేలాల్సి ఉందినాగబాబు పిఠాపురం పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ధన్యవాదాలు చెబుతూ ఓ ప్రెస్ నోట్ విడుదల చేశారు. తన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు స్థానిక జనసేన నేతలకు కూడా థ్యాంక్స్ చెప్పారు. అయితే టీడీపీ నేతలు రచ్చ చేయడంపై ఆయన ఎక్కడా పెదవి విప్పలేదు. నాగబాబు పిఠాపురం పర్యటనలో తనను అడ్డుకుని మోటార్ సైకిల్ అద్దాలు పగలగొట్టారని జనసేన నేత మొయిళ్ల నాగబాబు పోలీసులకు ఫిర్యాదు చేయడం విశేషం. తన విధులకు ఆటంకం కలిగించారంటూ పిఠాపురం అడిషనల్ ఎస్సై జానీ భాషా కూడా మరో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులపై గొల్లప్రోలు పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేయడం విశేషం.పిఠాపురం వ్యవహారం రెండు పార్టీల అధిష్టానాల వద్దకు వెళ్లింది. ప్రస్తుతానికి ఈ వ్యవహారంపై అధినేతలిద్దరూ సైలెంట్ గానే ఉన్నారు. నాగబాబు తొలి పర్యటనే ఇలా జరగడంతో అటు జనసేన నేతలు కూడా గుర్రుగా ఉన్నారు. పిఠాపురంలో జనసేనకు పక్కలో బల్లెంలా మారేందుకు టీడీపీ నేత వర్మ శక్తి వంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ పదవి వచ్చి ఉంటే వర్మ సైలెంట్ గా ఉండేవారు. కానీ అటు సీటు త్యాగం చేసి, ఇటు పదవి రాకపోవడంతో ఆయన హర్ట్ అయ్యారు. దీంతో పిఠాపురం కాస్త హాట్ సీట్ గా మారింది.

## ఆక్వారంగం.... సాయం కోసం ఎదురు చూపులు

ఏలూరు, ఏప్రిల్ 7, అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. రైతుల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు చంద్రబాబు లేఖ రాశారు. ట్రంప్ విధిస్తున్న అడ్డగోలు సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్ర జీడీపీలో ఆక్వా రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భారత దేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా 27శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. వీటిలో రొయ్యలే 92శాతం వాటాను కలిగున్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత దేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు.ఇక ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10శాతం సుంకమే విధించింది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ వారికి అనుకూలంగా మారుతుందన్నారు. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ రెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్, భారత్ దేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది.అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా వెళ్లే అన్ని ఎగుమతులపైన ఈ భారం పడుతుందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. గతంలో వచ్చిన ఆర్డర్స్ కు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్ పోట్లలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది.యూరోపియన్ యూనియన్ లో భారతీయ ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్ ను ఆక్రమిస్తున్నాయని తెలిపారు చంద్రబాబు.ఇక వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్స్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే, ఇప్పుడు అంతిమ ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్స్ ల కారణంగా ఆ దేశాలు కూడా మనకిచ్చిన ఆర్డర్స్ ను రద్దు చేసుకున్నాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంటను ఎక్కడ ఉంచాలో కూడా తెలియడం లేదని గందరగోళమైన పరిస్థితిలో రైతాంగం ఉందని తెలిపారు. మరోవైపు 27శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్నారు చంద్రబాబు

## విశాఖ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాఖపట్నం,అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రాయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా డుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం చేస్తూనే “అడవి తల్లి బాట” కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో అయన శ్రీకారం చుడతారు. అంతకు ముందు విమానాశ్రయంలో విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్.హరేంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ, పార్టీ నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, పసుపులేటి ఉషాకిరణ్, బోడపాటి శివదత్, భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు ఘన స్వాగతం పలికారు

## పవన్ అలా ముందుకు...



విజయవాడ, ఏప్రిల్ 7, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బాటలు మెరుగుపర్చుకుంటున్నారు. అన్ని సామాజికవర్గాలను కలుపుకుని వెళుతూ తన లక్ష్యాన్ని ఆయన నిర్దేశించుకున్నట్లే కనపడుతుంది. తనకు ఇంతటి విజయాన్ని అందించిన కాపు సామాజికవర్గంతో పాటు అభిమానుల ఆశలు నీరుగార్చకుండా కొంత ఆలస్యమయినా అనుకున్న టార్గెట్ ను రీచ్ అవ్వడానికి ఒక మార్గాన్ని రూపొందించుకుంటున్నారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇటు కాపు సామాజికవర్గం, అటు కమ్మ సామాజికవర్గంతో పాటు బీసీ ఓటర్లతో పాటు అన్ని వర్గాలను తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు పవన్ కల్యాణ్ చేస్తున్నట్లే కనిపిస్తుంది.ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నుంచి ఫుల్లు సపోర్టు పవన్ కల్యాణ్ కు ఉంది. మోదీ నుంచి కింది స్థాయి నేతల వరకూ పవన్ కల్యాణ్ ను అభిమానిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తక్కవ సార్లు ఢిల్లీకి వెళుతూ వారితో సత్సంబంధాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూ ఫ్యూచర్ లో తనకు అండగా నిలబడేందుకు అన్ని రకాలుగా ఒక్కొక్క మెట్టును పేర్చుకుపోతున్నారు. బీజేపీ కూడా పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలని గట్టిగా అనుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాదు. ఇప్పుడు కాకుండా అవసరమైన సమయంలో పవన్ ను సీఎం పదవి ఎక్కించాలన్న ఉద్దేశ్యంతో కమలనాథులున్నారు.పవన్ కల్యాణ్ కూడా నిదానంగా మెట్లను పేర్చుకుపోతున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పుడు అందరి మనిషిలా కనిపిస్తున్నారు. ఇటు తెలుగుదేశం పార్టీ క్యాడర్ తో పాటు మిగిలిన సామాజికవర్గాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఫ్యూచర్ సీఎంగా అడుగులు వేస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒకవైపు హిందుత్వాన్ని భుజానకెత్తుకున్నారు. సనాతన ధర్మం పేరుతో పవన్ కల్యాణ్ అటు బీజేపీ మనసును దోచుకోవడమే కాకుండా ఇటు హిందుత్వ నినాదాన్ని అందుకుని తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకున్నా ఆయన గోల్ మాత్రం ముఖ్యమంత్రి పదవి అనేలా వ్యవహార శైలి కనిపిస్తుంది. తాజాగా భద్రాచలం రామయ్య కల్యాణానికి హాజరు కావడం కూడా అందులో భాగమేనంటున్నారు.కమ్మ సామాజికవర్గం కూడా చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ ను మాత్రమే ముఖ్యమంత్రిగా కోరుకుంటారు. జగన్ ను ఎట్టిపరిస్థితుల్లో వారు అంగీకరించే పరిస్థితి ఉండదు. ఆర్థికంగా, సామాజికపరంగా, ఎన్ఆర్ఐల నుంచి పారిశ్రామికవేత్తలు, సినీ పెద్దల వరకూ చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ కు ముఖ్యమంత్రి పదవి రావాలని కోరుకుంటారు. ఇక ఇటు కాపు సామాజికవర్గం, అటు అభిమానుల బలమైన కోరిక పవన్ సీఎం కావడమే. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. గిరిజనులు, దళితులు, బలహీనవర్గాల ప్రతినిధిగా పవన్ కల్యాణ్ తనను తాను మలచుకుంటూ పోతున్నారు. అయితే సుదీర్ఘ కాలం పాటు వేచి చూసైనా పవన్ కల్యాణ్ తన గోల్ ను చేరే అవకాశాలు మాత్రం లేకపోలేదు.

## గర్భం కాని గర్భం...

### 9 నెలల తర్వాత అసలు రహస్యం

రాజమండ్రి, ఏప్రిల్ 7,అమ్మా.. అనే పిలుపు మహిళల జీవితంలో ఎంతో అమూల్యమైనది. అమ్మతనంతోనే తమ జీవితం పరిపూర్ణమవుతుందని ఎంతో మంది మహిళలు నమ్ముతారు. అయితే, ప్రస్తుతమున్న కాలంలో అమ్మతనం అనేది చాలా మంది మహిళలకు అంత సులువుగా దొరకట్లేదు. సంతానలేమి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. పెళ్లైన ఎన్నో జంటలు సంతానం కోసం ఏళ్లపాటు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇదే పరిస్థితి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలానికి చెందిన ఓ మహిళకు ఎదురైంది. పెండ్లి జరిగి ఏళ్లు గడుస్తున్నా గర్భం దాల్చకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లోవాళ్ల మాటలు భరించలేక ఆ మహిళ ఎవ్వరూ ఊహించని సాహసానికి ఒడిగట్టింది. దీంతో తొమ్మిది నెలలు మానసిక యాతన అనుభవించింది.దేవీపట్నం మండలంకు చెందిన జంటకు పెళ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం కలగలేదు. దీంతో మహిళ సంతానలేమి కారణంగా సూటిపోటి మాటలు ఎదర్కోక తప్పలేదు. వారి మాటలను భరించలేక పోయిన మహిళ గర్భం దాల్చానంటూ అందరినీ నమ్మించింది. ప్రతినెలా భర్తతో కలిసి రాజమహేంద్రవరం ఆస్పత్రికి వెళ్లేంది. భర్తను బయటే ఉంచి వైద్యురాలి వద్దకు వెళ్లేది. గర్భం దాల్చడానికి తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి మాట్లాడి వెళ్లిపోతుండేది. భర్తకు, అత్తింటిలోని వారికి మాత్రం వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పేది.నెలలు గడుస్తుండటంతో గర్భిణిలా కనిపించేందుకు చీర లోపల ఒత్తుగా దుస్తులు అమర్చుకునేది. తొమ్మిది నెలలు నిండడంతో ఈనెల 3న భర్త, అత్తతో కలిసి రాజమహేంద్రవరం ఆసుపత్రికి ప్రసవం కోసమని వెళ్లింది. అక్కడ ఏం చేయాలో ఆమెకు పాలుపోలేదు. దీంతో ఆ మహిళ మరో కొత్త ప్లాన్ వేసింది. ఆస్పత్రి వద్దకు వెళ్లాక వెంటనే వస్తానని చెప్పి భర్త, అత్తకు దూరంగా వెళ్లింది. ఎంతసేపటికి భార్య రాకపోవటంతో ఆస్పత్రి వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల్లో భర్త, అతని తల్లి వెతికారు. ఆచూకీ దొరక్కపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వైసీపీ సీఎంగా.. భారతి



విజయవాడ, ఏప్రిల్ 7, వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదుప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుందిఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

## ప్రవీణ్ కేసు..కొత్త మలుపులు..

రాజమండ్రి, విజయవాడ, ఏప్రిల్ 7,పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయంలో క్రమక్రమంగా మీడియా, సోషల్ మీడియా హడావిడి కాస్త తగ్గింది. ఆందోళనకారులు కూడా కాస్త చల్లబడ్డారు. అయితే అప్పటికే జరగాల్సిందంతా జరిగిపోయింది. సోషల్ మీడియాలో ఎవరికివారు విశ్లేషకులైపోయారు. అది ప్రమాదం కాదు, హత్యేనంటూ తీర్మానించేశారు. ఆ హత్య ఎలా జరిగిందో కూడా వివరిస్తున్నట్టుగా మాట్లాడారు. ప్రవీణ్ పగడాల సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చేంత వరకు మీడియా, సోషల్ మీడియాలో అది ప్రమాదం కాదు, హత్యేనంటూ హోరెత్తిపోయింది. కానీ సీసీ టీవీ ఫుటేజీలు బయటపడిన తర్వాత ఈ కేసులో చిక్కుముడులు ఒక్కొక్కటే వీడుతున్నాయి. పోలీస్ విచారణపై తమకు నమ్మకం ఉందని ఎక్కువగా స్పందించవద్దని కుటుంబ సభ్యులే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వరుస కేసులు నమోదవడం విశేషంప్రవీణ్ పగడాల మరణం తర్వాత సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ వైరల్ గా మారింది. కొంతమంది తీవ్రంగా స్పందించారు. మతాలను మధ్యలోకి తీసుకొచ్చారు. గతంలో వార్నింగ్ లు ఇచ్చినవారే ఇప్పుడు చంపేసి ఉంటారని అనుమానించారు. సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చిన తర్వాత కూడా ఇది ముమ్మాటికీ హత్యనంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ చేసిన వ్యాఖ్యల్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. అది హత్యే అయితే అందుకు మీ దగ్గరున్న ఆధారాలు చూపండి అంటూ నోటీసులిచ్చారు. హర్షకుమార్ కూడా తగ్గేది లేదన్నారు. అసలు అది హత్య కాదంటూ మీ దగ్గర ఉన్న ఆధారేంటో చూపెట్టాలన్నారు. తాను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా వివరాలు రాబడతానని చెబుతున్నారు.హర్షకుమార్ సంగతి పక్కనపెడితే.. క్రిస్టియన్ సామాజిక వర్గం నుంచి కూడా కొంతమంది పాస్టర్లు, ఇతర సంఘాల నేతలు ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేశారు. ఈ ఆరోపణలన్నిటినీ పోలీసులు నిశితంగా గమనించారు. అసత్య ప్రచారం చేయెుద్దని, మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని గతంలోనే పోలీసులు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా కొంతమంది మరింత దూకుడుగా వ్యవహరించారు. అప్పటికప్పుడు పోలీసులు సంయమనం పాటించారు. ప్రవీణ్ పగడాల మృతిపై ఆందోళనలు కాస్త సద్దుమణిగిన తర్వాత ఆరోపణలు చేసిన వారిపై దృష్టి పెట్టారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వారిపై కూడా వారు ఫోకస్ పెంచారు. వారందరికీ ఇప్పుడు నోటీసులిస్తున్నారు. ఆయన మృతి విషయంలో ఏమైనా కొత్త విషయాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలంటున్నారు. అదే సమయంలో మరింత దూకుడుగా వ్యవహరించి, తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టారుప్రవీణ్ మరణంపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజల్ని రెచ్చగొడుతున్నారనే ఆరోపణలపై తాజాగా ఇద్దరిపై కేసులు పెట్టారు పోలీసులు.

# స్పోర్ట్స్ న్యూస్

## వాంఖడేలో పదేళ్లుగా ఓటమే.. ఈసారైనా ముంబైకి చెక్ పెడతారా..?



ఐపీఎల్‌లో కొన్ని మ్యాచ్‌లు ఉత్కంఠ రేపుతాయి. హోరాహోరీగా జరిగే పోరాటాలను వీక్షించేందుకు అభిమానులు అమితాసక్తి చూపిస్తుంటారు. ముంబై ఇండియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఖీఅః)మ్యాచ్ కూడా అలాంటిదే. తొలి సీజన్ నుంచి పోటాపోటీగా ఆడే ఈ రెండు జట్లు 18వ సీజన్‌లో కీలక పోరుకు సిద్ధమయ్యాయి. మరికొన్ని గంటల్లో వాంఖడే స్టేడియం వేదికగా ముంబై, ఆర్సీబీ మ్యాచ్ జరుగనుంది.ఈ నేపథ్యంలో గత రికార్డులను పరిశీలిస్తే ఈ మైదానంలో 10 ఏళ్లుగా బెంగళూరు ఓడిపోతూనే ఉంది. చివరిసారిగా 2015 ముంబైపై గెలుపొందిన ఆర్సీబీ.. ఈసారి ఎలాగైనా మాజీ ఛాంపియన్‌కు చెక్ పెట్టాలనే కసితో ఉంది. సొంత మైదానంలో పంజా విసిరే ముంబైని నిలువరించాలంటే ఆర్సీబీ సర్వశక్తులు ఒడ్డాల్సిందే.వాంఖడేలో 2015లో జరిగిన మ్యాచ్‌లో ముంబై బౌలర్లను ఉ తకారేశారు కోహ్లీ, ఏబీ డివిలియర్స్. 59 బంతుల్లోనే డివిలియర్స్ 133 పరుగుతో అజేయంగా నిలవగా.. కోహ్లీ 82 నాటౌట్‌గా మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వీళ్లు లసిత్ మలింగ, బుమ్రా బౌలింగ్‌ను చీల్చి చెండాడి.. 215 రన్స్ జోడించి జట్టుకు కొండంత స్కోర్ అందించారు. వీళ్లిద్దరి విధ్వంసంతో ఆర్సీబీ వికెట్ నష్టానికి 235 పరుగులు కొట్టింది బెంగళూరు. ఛేదనలో ముంబై దీటుగా బదులిచ్చింది. 200 ప్లస్ స్కోర్ చేసింది. కానీ, 39 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.పద్దెనిమదో సీజన్‌ను విజయంతో ఆరంభించిన ఆర్సీబీ.. చెపాక్‌లో 17 ఏళ్ల తర్వాత చెన్నై సూపర్ కింగ్స్‌పై తొలిసారి గెలుపొందింది. అయితే.. హ్యాట్రిక్ విక్టరీ కొడుతుందనుకున్న వేళ.. గుజరాత్ టైటన్స్ చేతిలో దారుణంగా ఓడిపోయింది. ప్రస్తుతం రెండు విజయాలు, 4 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్న ఆర్సీబీ వాంఖడేలో ముంబై ఇండియన్స్‌ను ఢీ కొడుతోంది. చెన్నైపై విజయం స్ఫూర్తితో.. ముంబై సొంత గడ్డపై పదేళ్ల పరాజయాల పరంపరకు చరమగీతం పాడాలనే ఉద్దేశంతో రజత్ పాటిదార్ బృందం బరిలోకి దిగనుంది. కానీ.. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా ఆడుతుండడం ముంబైకి ప్లస్ పాయింట్ కానుంది.పవర్ ప్లేలో ఈ యార్కర్ కింగ్ విజృంభిస్తే బెంగళూరుకు కష్టాలు తప్పకపోవచ్చు. గాయం కారణంగా లక్నోసూపర్ జెయింట్స్ మ్యాచ్‌కు దూరమైన రోహిత్ శర్మ బరిలోకి దిగే అవకాశముంది. ప్రతి సీజన్ మాదిరిగానే ఈసారి కూడా ఆర్సీబీ కోహ్లీపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ శుభారంభాలు ఇస్తున్నా.. మిడిలార్డర్‌లో కెప్టెన్ రజత్ పాటిదార్ రాణిస్తున్నా.. కుర్రాడు దేవ్‌దత్ పడిక్కల్, లివింగ్‌స్టోన్, జితేశ్ శర్మలు నిరాశపరుస్తున్నారు. టాపార్డర్ నుంచి మిడిలార్డర్ వరకూ అందరూ సమిష్టిగా ఆడితే తప్ప ముంబైపై భారీ స్కోర్ చేయడం అసాధ్యం. రాత్రి 7:00 గంటలకు టాస్ పడనుంది. 7:30 గంటలకు మ్యాచ్ మొదలు కానుంది

## చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌లను పట్టించుకోం..! అశ్విన్ ఛానెల్ షాకింగ్ నిర్ణయం..




ఐపీఎల్ 2025లో రవిచంద్రన్ అశ్విన్ చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌కు ఆడుతున్న విషయం తెలిసిందే. అలాగే అశ్విన్‌కు ఒక యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. ఆ ఛానెల్ నుంచి ఒక షాకింగ్ స్టేట్‌మెంట్ వచ్చింది. అదేంటంటే.. ఇకపై చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌లకు సంబంధించి ఎలాంటి విశ్లేషణలు, వీడియోలు చేయమంటూ వెల్లడించింది. మరి ఇందుకు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. 2020లో అశ్విన్ యూట్యూబ్ ఛానెల్ స్టార్ట్ చేశాడు. క్రికెట్‌కు సంబంధించి మ్యాచ్ విశ్లేషణలు చేస్తూ.. పలు విషయాలపై తాను స్పందిస్తూ, తన అభిప్రాయాలు, అలాగే ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయాలను తెలుసుకుంటూ ఉంటాడు.పలువురిని ఇంటర్వ్యూ కూడా చేశాడు. తాజాగా ఐపీఎల్‌కు సంబంధించి అతని టీమ్ మ్యాచ్‌లను విశ్లేషిస్తోంది. గత వారం ఛానెల్‌లో పోస్ట్ చేసిన అశ్విన్ వీడియోలలో ఒకదానిలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు మాజీ డేటా విశ్లేషకుడు ప్రసన్న అగోరం మాట్లాడుతూ.. సీఎస్‌కే టీమ్‌లో రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా లాంటి సీనియర్ బౌలర్లు ఉన్నప్పటికీ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన నూర్ అహ్మద్‌ను ఆడించడంపై విమర్శలు చేశాడు. ఆ తర్వాత ఆర్సీబీ, ఢిల్లీ చేతిలో చెన్నై సూపర్ కింగ్స్ ఓటమి పాలు కావడంతో అగోరం వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాది. ఇదే విషయంపై సీఎస్‌కే హెడ్ కోచ్‌ను ప్రశ్నించినప్పుడు.. అశ్విన్‌కు యూట్యూబ్ ఛానెల్ ఉన్న విషయం కూడా తనకు తెలియదని, ఇప్పుడది అసంబద్ధం అంటూ పేర్కొన్నాడు.ఆ తర్వాత అశ్విన్ యూట్యూబ్ ఛానెల్ నుంచి ఆ వీడియోను తొలగించారు. ఇప్పుడు తాజాగా సీఎస్‌కే మ్యాచ్‌లకు సంబంధించి ఎలాంటి విశ్లేషలను చేయబోమంటూ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్ అడ్మిన్ వెల్లడించాడు. ఐపీఎస్ సీజన్ ముగిసే వరకు సీఎస్‌కే గురించి ఎలాంటి విషయాలు చర్చించడం లేదంటూ పేర్కొన్నారు. ఆల్రెడీ ఆ టీమ్‌లో అశ్విన్ ఆడుతున్నాడు కాబట్టి, ఆ టీమ్‌కు సంబంధించి తన యూట్యూబ్ ఛానెల్‌లో విమర్శలు చేయడం, వాళ్ల స్ట్రాటజీని ప్రశ్నించడం సరికాదనే విమర్శలు వచ్చాయి. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో మొండిచెయి చూపించారు.. కట్ చేస్తే.. ఐపీఎల్ లో వికెట్ల తుక్కురెగ్గొడుతున్నఉ బౌలర్!

ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ లబ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన మ్యాచ్ పలు క్షణాలలో రసవత్తరంగా సాగింది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ సునాయాసంగా ఏడు వికెట్ల తేడాతో గెలవడం మాత్రమే కాక, మహ్మద్ సిరాజ్ అద్భుతమైన బౌలింగ్‌తో (4/17) తన సత్తా చాటాడు. అయితే మ్యాచ్ తర్వాత సిరాజ్ చేసిన వ్యాఖ్యలు అందరినీ కదిలించాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం భారత జట్టులో చోటు దక్కకపోవడం తాను మొదట్లో జీర్ణించుకోలేకపోయానని, తాను ఎంతో కష్టపడి తన ఫిట్‌నెస్‌పై, బౌలింగ్‌పై పని చేశానని సిరాజ్ తెలిపాడు. “ఒక ప్రొఫెషనల్‌గా, మీరు భారత జట్టులో స్థిరంగా ఉంటే, అటు తర్వాత ఎంపిక చేయకపోతే కొంత సందేహం కలుగుతుంది. అయితే నేను నా ఉత్సాహాన్ని కోల్పోకుండా ఎఖఒ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూశాను” అని సిరాజ్ తెలిపాడు.తన తప్పుల్ని గుర్తించి వాటిని సరిదిద్దుకోవడం ద్వారా తాను తన ఆటను మెరుగుపర్చుకున్నానని, ఇప్పుడు తన బౌలింగ్‌ను తాను నిజంగా ఆస్వాదిస్తున్నానని కూడా చెప్పాడు. మ్యాచ్ సమయంలో తన తల్లిదండ్రులు స్టేడియంలో ఉండడం తనకు అదనపు ప్రేరణను కలిగించిందని, “సొంత మైదానంలో ఆడుతుంటే ప్రత్యేకమైన అనుభూతి కలుగుతుంది” అని అన్నారు. గతంలో ఖీఅః తరఫున ఏడు సీజన్లు ఆడిన సిరాజ్, ఇప్పుడు తన మానసిక బలంపై చాలా కృషి చేశానని చెప్పాడు.మ్యాచ్ అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ కూడా సిరాజ్ ప్రదర్శనపై ప్రశంసలు కురిపించాడు. టీ20 ఫార్మాట్‌లో బౌలర్లు నిజమైన గేమ్ ఛేంజర్లు అని అభిప్రాయపడ్డ గిల్, తమ జట్టులో బౌలర్లకు ఇచ్చే ప్రాధాన్యం వల్లే విజయం సాధించగలిగామని చెప్పాడు. శుభ్‌మాన్ గిల్ స్వయంగా కూడా అద్భుతంగా ఆడి 43 బంతుల్లో 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక వాషింగ్టన్ సుందర్ బాటింగ్‌లో 29 బంతుల్లో 49 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. గిల్ అతనిపై మాట్లాడుతూ, “ముంబైతో మ్యాచ్‌లో అతను చాలా బాగా ఆడాడు. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం వల్ల మాకు బ్యాలెన్స్ కలిగింది. వాషింగ్టన్ చాలా మంచి భాగస్వామ్యాన్ని అందించాడు” అన్నారు.వాషింగ్టన్ కూడా తన కెప్టెన్ సలహా మేరకు ఇన్నింగ్స్‌ను లోతుగా తీసుకెళ్లాలని అనుకున్నానని వెల్లడించాడు. “హైదరాబాద్‌లో రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ మెరుగ్గా ఉంటుంది. అదే కారణంగా స్కోర్ ఛేదించడం సులభం అవుతుంది. నాకు దీనిపై అనుభవం ఉంది, అది నాకు ఉపయోగపడింది” అని తెలిపాడు. అయితే ూఖీఊ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ మాత్రం వికెట్ తన బలంపై అనుకున్నంతగా సహకరించలేదని, చివర్లో విరామాల మధ్య ూఖీఊ బాట్స్‌మెన్ తడబడినట్టు అంగీకరించాడు. “ఇది సాంప్రదాయ హైదరాబాద్ పిచ్ కాదు. స్పిన్ ఎక్కువగా ఉండకపోవడంతో వారు బాగా బ్యాటింగ్ చేయగలిగారు” అని పేర్కొన్నారు.




## రెండేళ్ల నిషేధం తర్వాత తిరిగొచ్చిన స్టార్ ఆల్‌రౌండర్

బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ నాసిర్ హుస్సేన్ రెండేళ్ల నిషేధం తర్వాత క్రికెట్ మైదానంలోకి వచ్చాడు. నాసిర్ హుస్సేన్ 2020-21 అబుదాబి టీ20 లీగ్ సందర్భంగా ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు రాగా.. దీనిపై విచారణ చేపట్టిన ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నాసిర్ హుస్సేన్ ను దోషిగా తేల్చింది. అబుదాబి టీ20 లీగ్ సందర్భంగా ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు అవినీతి నిరోధక నియమావళిని ఉల్లంఘించినట్లు నాసిర్ హుస్సేన్ మూడు ఆరోపణలను అంగీకరించాడు. దీంతో హుస్సేన్ ను రెండేళ్లపాటు అన్ని రకాల క్రికెట్ ఫార్మాట్ల నుంచి నిషేధించారు. అందులో ఆరు నెలలు సస్పెండ్ చేశారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం నాసిర్ హుస్సేన్ నిషేధానికి సంబంధించిన అన్ని ప్రమాణాలను పూర్తి చేసుకుని కెరీర్ ను తిరిగి ప్రారంభించేందుకు అర్హత సాధించాడు.నాసిర్ హుస్సేన్ పై నిషేధం ఎత్తివేయడంపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది. నాసిర్ హుస్సేన్ అధికారిక క్రికెట్ ఆడటానికి ఏప్రిల్ 7,2025 నుంచి మార్గం తెరిచి ఉందని తెలిపింది. నిషేధ నిబంధనల ప్రకారం నాసిర్ హుస్సేన్ అవినీతి నిరోధక విద్యా సెషన్ పూర్తి చేయడంతో పాటు అన్ని అవసరాలను తీర్చాడని పేర్కొంది. నాసిర్ హుస్సేన్ తనపై సస్పెన్షన్ ఎత్తివేసిన రోజునే ఢాకా ప్రీమియర్ డివిజన్ లీగ్ మ్యాచ్ లో రూప్‌గంజ్ టైగర్స్ క్రికెట్ క్లబ్ తరపున ఆడుతున్నాడు. నాసిర్ హుస్సేన్ రూప్ గంజ్ టైగర్స్ తరపున ఘాజీ గ్రూప్ జట్టుతో తలపడ్డాడు.నాసిర్ హుస్సేన్ 2011లో బంగ్లాదేశ్ తరపున అంతర్జాతీయ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు. 2011 నుంచి 2018 మధ్య కాలంలో అంతర్జాతీయ క్రికెట్ లోని మూడు ఫార్మాట్లలో బంగ్లాదేశ్ కు ప్రాతినిధ్యం వహించాడు. ఈ కాలంలో ఈ స్టార్ ఆల్‌రౌండర్ 19 టెస్టులు, 65 వన్డేలు, 31 టీ20 అంతర్జాతీయ మ్యాచ్ లు ఆడాడు. నాసిర్ హుస్సేనే ఫస్ట్ క్లాస్, లిస్ట్ ఏ క్రికెట్ రెండింటిలోనూ 6,000 పరుగులు సాధించాడు. రెండు ఫార్మాట్లలో హుస్సేన్ 17 సెంచరీలు సాధించాడు. నాసిర్ హుస్సేన్ బంగ్లాదేశ్ తరపున 2018లో తన చివరి మ్యాచ్ ఆడాడు. అప్పటి నుంచి నాసిర్ హుస్సేన్ ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్ మ్యాచ్‌ల్లో పాల్గొంటూ వస్తున్నాడు.



## మోదీని కలిసిన శ్రీలంక మాజీ క్రికెటర్లు.. జయసూర్య విజ్ఞప్తికి స్పందించిన ప్రధాని



కొలంబో: శ్రీలంకలో ప్రధాని మోదీ పర్యటించిన విషయం తెలిసిందే. అయితే ఆ టూర్ సమయంలో.. లంక మాజీ క్రికెటర్లు మోదీని కలిశారు. భారత ప్రధానిని కలిసిన వారిలో జయసూర్య అరవింద డిసిల్వా, కలువితరణ, చమిండ వాస్, కుమార ధర్మసేన ఉన్నారు. 1996లో ప్రపంచ కప్ గెలిచిన ఆ బృందాన్ని మోదీ ప్రశంసించారు. ఆ రోజుల్లోనే టీ20 స్టయిల్ క్రికెట్ ఆడినట్లు ఆయన మెచ్చుకున్నారు. ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న తమ దేశంలో టూర్ చేసేందుకు భారత జట్టును పంపినందుకు మోదీకి లంక మాజీ క్రికెటర్లు ధన్యవాదాలు తెలిపారు.అయితే ఈ భేటీ సందర్భంగా మాజీ ఓపెనర్ జయసూర్య ఓ రిక్వెస్ట్ చేశారు. శ్రీలంకలో దాదాపు అంతటా క్రికెట్ ఆడుతామని, కానీ జాఫ్నాలో ఆడడం లేదని, శ్రీలంక క్రికెట్ కోచ్‌గా ఓ విజ్ఞప్తి చేస్తున్నానని, జాఫ్నాలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు సహకరించాలని మోదీని జయసూర్య కోరాడు. ఒకవేళ స్టేడియాన్ని ఏర్పాటు చేస్తే అది జాఫ్నా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నాడు.జయసూర్య తమ సాయాన్ని కోరడం సంతోషంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తన టీం ఈ విషయాన్ని నోట్ చేసుకుందన్నారు. శ్రీలంకలో ఎక్కువ శాతం అంతర్జాతీయ మ్యాచ్‌లు కొలంబో, పల్లకిలే, గాలే స్టేడియాల్లో జరుగుతుంటాయి. గత ఏడాది లంకలో పర్యటించిన భారత జట్టు కొలంబో, పల్లెకిలేలో మాత్రమే మ్యాచ్ ఆడింది.

## ఇషాంత్ శర్మకు జరిమాన విధించిన బీసీసీఐ.. ఇదీ కారణం

హైదరాబాద్: గుజరాత్ టైటాన్స్ బౌలర్ ఇషాంత్ శర్మకు జరిమానా వేశారు. అతనికి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించారు. ఓ డీమెరిట్ పాయింట్ కూడా అతని ఖాతాలోకి వెళ్లింది. ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబద్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో .. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. దీనిపై ఐపీఎల్ ఓ స్టేట్మెంట్ రిలీజ్ చేసింది.ఐపీఎల్‌లోని ఆర్టికల్ 2.2 ఉల్లంఘించిన లెవల్ 1 అఫెన్స్‌కు ఇషాంత్ పాల్పడినట్లు తెలిపారు. క్రికెట్ సామాగ్రిని, కానీ దుస్తుల్ని కానీ, గ్రౌండ్ ఈక్విప్మెంట్ పట్ల కానీ అమర్యాదరకంగా ప్రవర్తిస్తే, అప్పుడు ఆర్టికల్ 2.2 కింద జరిమానా విధిస్తారు. అయితే లెవల్ 1 నేరాన్ని ఇషాంత్ అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్ విధించిన ఫైన్‌ను ఆమోదించాడు.హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ నెగ్గినా.. ఆ మ్యాచ్‌లో ఇషాంత్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్లలో 53 పరుగులు ఇచ్చేశాడు. 13 ఓవర్ల తర్వాత ఫీల్డింగ్‌లో షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ మైదానంలోకి దిగాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇషాంత్ ఇప్పటి వరకు ఎక్కువ పరుగులు ఇచ్చాడు. అతను మూడు మ్యాచుల్లో 8 ఓవర్లు వేసి 107 రన్స్ సమర్పించాడు. కేవలం ఒక్క వికెట్ మాత్రమే తీసుకున్నాడు.



# ఈ వేసవిలో కివీ పండు చేసే ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే మీరు వదిలిపెట్టరు



ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు ఏం తినాలి? ఏం తినకూడదు? అనే విషయాన్ని కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు ముఖ్యంగా పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. అందులోనూ సీజనల్ ఫ్రూట్స్ ను తినడం పొరపాటున కూడా మరిచిపోవద్దు. కివి పండ్లలో ఫుల్ పోషకాలు ప్రస్తుతం వేసవి కాలంలో ఉన్నాం. ఈ సీజన్లో దొరికే పండ్లను తింటే ఎంతో మంచిది. ఇక ఈ సీజన్లో మనం కివి పండును ఎక్కువగా తింటే మంచిదని చెప్పవచ్చు. కివి పండులో విటమిన్లు, విటమిన్ సి, విటమిన్ ఈ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాలతో మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ కివి పండును వేసవిలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కివి పండ్లతో చర్మ ఆరోగ్యం కివి పండ్లను ప్రతిరోజు తినడం వల్ల చర్మ సమస్యలు దూరమవుతాయి. ముఖ్యంగా వేసవికాలంలో కివి పండు చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. కివి పండ్లు విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ ప్రక్రియకు ఎంతగానో దోహదం చేస్తాయి. కివి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. కివి పండుతో గుండె ఆరోగ్యం కివి పండ్లు కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. కివి పండులో ఉండే పోషకాలు విటమిన్ సి, పాలిఫెనాల్స్, పొటాషియం వంటివి గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. కివి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుస్తాయి. వీటిలో ఉండే విటమిన్ సి కారణంగా మన కంటి చూపు మెరుగు పడుతుంది. 5 కివి పండ్లతో శరీరంలో మంచి బ్యాక్టీరియా చైనా, తైవాన్ ప్రధాన భూభాగానికి చెందినది అయిన కివి పండు న్యూజిలాండ్, కాలిఫోర్నియా వంటి దేశాలలో వాణిజ్యపరంగా బాగా పండిస్తారు. ప్రస్తుతం మనదేశంలో కూడా ఇది అన్ని ప్రాంతాలలోనూ అందుబాటులో ఉంది. కివి పండును చైనీస్ గూస్ బెర్రీ అని పిలుస్తారు. కివి పండ్లను తింటే మన శరీరంలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. బీపీని, డయాబెటిస్ ను కంట్రోల్ చేసే కివీ పండు గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుంచి కివీ ఉపశమనం కలిగిస్తుంది. బీపీని, డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. ఆస్తమా లక్షణాలను తగ్గిస్తుంది. క్యాన్సర్ నివారణకు ఎంతగానో దోహదం చేస్తుంది. మన బరువు తగ్గడానికి కూడా కివి పండు అద్భుతంగా పనిచేస్తుంది.

# నాటు సారా తాగడం ఏం జరుగుతుందో తెలుసా..?

"నాటు సారా" అంటే దేశీయంగా తయారుచేసే ఒక రకమైన మద్యము. దీనిని బెల్లం లేదా ఇతర పులియబెట్టిన పదార్థాల నుండి తయారుచేస్తారు. ఇది చట్టవిరుద్ధంగా తయారుచేయబడుతుంది. ఇది తరచుగా ప్రమాదకరమైన పదార్థాలను కలిగి ఉంటుంది, ఇది వినియోగదారులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.దీని తయారీ, అమ్మకం,వినియోగం అనేక ప్రాంతాలలో నిషేధించబడింది. తయారీ విధానం: నాటు సారాను సాధారణంగా పులియబెట్టిన బెల్లం, ఇతర పదార్థాలతో తయారు చేస్తారు. ఈ ప్రక్రియలో సరైన పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రమాదకరమైన రసాయనాలు, బ్యాక్టీరియా ఏర్పడే అవకాశం ఉంది.ప్రమాదాలు: నాటు సారాలో మిథనాల్ వంటి విషపూరిత పదార్థాలు ఉండవచ్చు. దీని వల్ల కళ్ళు పోవడం, కాలేయం దెబ్బతినడం, గుండె సంబంధిత సమస్యలు, చివరికి మరణం కూడా సంభవించవచ్చు. చట్టపరమైన సమస్యలు: నాటు సారా తయారు చేయడం, విక్రయించడం, తాగడం చట్టవిరుద్ధం. దీనిని తయారుచేసేవారు, విక్రయించేవారు, తాగేవారు చట్టపరమైన చర్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఆరోగ్య సమస్యలు: నాటు సారా తాగడం వల్ల తక్షణ ఆరోగ్య సమస్యలతో పాటు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇది కాలేయానికి, మూత్రపిండాలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. నాటు సారాకు బదులుగా చట్టబద్ధంగా విక్రయించే మద్యం తాగడం సురక్షితం.కాలేయ వ్యాధులు: నాటు సారాలో ఉండే అధిక ఆల్కహాల్ శాతం కాలేయాన్ని దెబ్బతీస్తుంది. దీని వల్ల కాలేయ సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయి. 5 5 గుండె సంబంధిత సమస్యలు: నాటు సారా తాగడం వల్ల రక్తపోటు పెరిగి గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. కడుపు సంబంధిత సమస్యలు: నాటు సారా కడుపులో మంటను కలిగిస్తుంది. దీని వల్ల అల్సర్, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. నాటు సారా తాగడం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కంటి చూపు మందగించడం: నాటు సారాలో మిథనాల్ అనే విషపూరితమైన రసాయనం ఉండటం వల్ల కంటి చూపు మందగించే ప్రమాదం ఉంది. ఒక్కోసారి పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. కిడ్నీ సమస్యలు: నాటు సారా కిడ్నీల పనితీరును దెబ్బతీస్తుంది. దీని వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ వచ్చే ప్రమాదం ఉంది. న్యూరోలాజికల్ సమస్యలు: నాటు సారా తాగడం వల్ల నరాల బలహీనత, పక్షవాతం వంటి న్యూరోలాజికల్ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మరణం: నాటు సారాలో మిథనాల్ అనే విషపూరితమైన రసాయనం ఉండటం వల్ల ఒక్కోసారి మరణం కూడా సంభవించవచ్చు.నాటు సారా తాగడం వల్ల కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం కూడా ప్రమాదంలో పడుతుంది. కాబట్టి, నాటు సారా తాగడం మానుకోవడం చాలా ముఖ్యం.



# చిరుధాన్యాలు కాదు ఆరోగ్యాన్నిచ్చే సిరిధాన్యాలు.. వదిలిపెట్టకండి

మన ఆరోగ్యం ఎవరి చేతులలోనూ ఉండదు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలోనే ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత సంపద ఉన్న ఆరోగ్యంగా లేకుంటే ఏం చేసినా, ఎంత సంపాదించినా వేస్ట్. ఆరోగ్యం లేకుంటే జీవితమే వృధా అవుతుంది. చిరు ధాన్యాలపై ప్రజలలో పెరిగిన అవగాహన మరి మనకు ఆహారం అనగానే పండ్లు ,కూరగాయలు,ఆకు కూరలే గుర్తొస్తాయి. కానీ ఈ మధ్య కాలంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందుతున్న ఆహారం చిరు ధాన్యాలు. ఇటీవల కాలంలో జనాలకు వీటిపైన చాలా అవగాహన పెరిగింది. చాలా చోట్ల చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార ఉత్పత్తులు లభిస్తున్నాయి. చిరు ధాన్యాల టిఫిన్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఇక చిరు ధాన్యాలతో పిండి వంటలు కూడా తయారు చేస్తున్నారు. చిరు ధాన్యాలలో వేటికవే స్పెషల్ ఇక ఎలాంటి చిరు ధాన్యాలతో మనం ఆరోగ్యంగా ఉంటామో తెలుసుకుందాం. చిరు ధాన్యాలలో కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు, అండ్రు కొర్రలు ఇలా చాలానే ఉన్నాయి. ఈ చిరు దాన్యాలన్నీ వేటికవే స్పెషల్. చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని భావించే వారు వీటిని ఒక టైం టేబుల్ ప్రకారం ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. చిరుధాన్యాలతో ఆరోగ్యం చిరు ధాన్యాలలో మన శరీరానికి కావలసిన బోలెడు విటమిన్లు, పోషకాలు ఉంటాయి. చిరు ధాన్యాలు ముఖ్యంగా మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవ్వటంతో పాటు మన శరీర బరువును తగ్గించటానికి చాలా బాగా ఉపయోగపడతాయి. అలాంటి ఆరోగ్యానిచ్చే వాటిలో రాగులు ఒకటి . ఇవి ఎముకలను బలంగా మారుస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, అనీమియాను నివారిస్తాయి. రాగులు ఆహారంలో




చేర్చుకుంటే ఆరోగ్యం రాగులను నానబెట్టి మొలకలు వచ్చాకా తినవచ్చు ఇలా తినడం వలన శరీరానికి మెరుగైన పోషకాలు అందుతాయి. ఆహారంలో రాగులను వివిధ రూపాల్లో చేర్చుకోవచ్చు . రాగులను పిండిగా చేసుకుని రాగి జావ చేసుకోవచ్చు రాగిజావ మంచి పౌష్టికాహారం. రాగి పిండితో దోశ,ఇడ్లీలు కూడా చేసుకోవచ్చు. రాగి సంకటి చేసుకుని తిన్నా మంచిదే. గుండె సమస్యరాకుండా చేసే జొన్నలు ఇక చిరుదాన్యాలలో మరొక ముఖ్యమైన సిరి ధాన్యం జొన్నలు, ఈ చిరు ధాన్యాలు తినడం వలన హార్ట్ ను హెల్దీగా ఉంచుతాయి. మన శరీరంలో గుండె ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో చాలా మందిని హార్ట్ సమస్య వెంటాడుతుంది. ఇక హార్ట్ సమస్యను అరికట్టడానికి తృణ ధాన్యాలలో మేలైనవి జొన్నలు. శరీరంలో ఇమ్యూనిటీ నీ పెంచుతుంది. శరీరంలో అనేక మంచి మార్పులను తెస్తుంది. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర జొన్నలు అధిక బరువును నియంత్రిస్తాయి. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర చాలా కీలకం. చెడు కొలెస్ట్రాల్ ను కరిగిస్తుంది. షుగర్ లెవల్ ను పెరగకుండా అరికడుతుంది. జొన్నలని నానబెట్టి మొలకలుగా తినవచ్చు,లేదా జొన్నలను పిండిగా చేసి జొన్నరొట్టెల రూపంలో ఆహారంగా తినవచ్చు. జొన్న ఇడ్లీ, జొన్న దోశ వంటివి కూడా చేసుకుని తినవచ్చు. ఈ జొన్నలలో మాంసకృతులు అధికంగా ఉంటాయి. రక్తం పెరగటానికి తోడ్పడే ఇనుము ,క్యాల్షియం బి విటమిన్లు ఉంటాయి. ఆరోగ్యానికి మేలు చేసే చిరు ధాన్యాలలో సజ్జలు స్పెషల్ ఫైబర్, మెగ్నీషియం పొటాషియం, జింక్ వంటి పోషకాలు సజ్జలలో పుష్కలంగా ఉంటాయి. అన్ని చిరు ధాన్యాలలో కెల్ల అధిక పోషకాలు సజ్జలలో ఉంటాయి..వీటిని ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణశక్తి మెరుగుపడుతుంది. సజ్జలను ఆహారంలో చేర్చుకుంటే మల బద్ధకం సమస్య ఉన్నవారికి ఉపశమనం కలుగుతుంది. అలాగే గుండె సంబంధిత వ్యాధులను అరికడుతుంది గుండె జబ్బుల ప్రమాదం రాకుండా సజ్జలు కాపాడుతాయి. డయాబెటిస్ ఉన్న వారికి సజ్జలు సూపర్ ఫుడ్ రక్త ప్రసరణలో గ్లూకోజ్ ను నిదానంగా విడుదల అయ్యేలా చేస్తాయి సజ్జలు. రక్తపు చక్కర స్థాయిలను ఆకస్మికంగా పెరగకుండా సజ్జలు అరికడతాయి. ఇవి మధుమేహం వున్న వారికి లేదా మధుమేహం బారిన పడే అవకాశాలు ఉన్న వ్యక్తులకు మంచి ఆహారం. సజ్జలు మధుమేహం బారిన పడకుండా కాపాడతాయి. సజ్జలను అన్నంగా, సజ్జల జావగా, ఇడ్లీ, దోశ వంటివి చేసుకుని కూడా తీసుకోవచ్చు. ముఖ్యమైన సిరి ధాన్యం కొర్రలు ఇక చిరుధాన్యాలలో మరో ముఖ్యమైన ఆహారంగా కొర్రలు చెప్పవచ్చు. కొర్రలలో ప్రోటీన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మరియు ఖనిజాలు సమపాళ్ళలో ఉండి ఆహారంలో భాగంగా తీసుకున్న వారికి మేలు చేస్తాయి. కొర్రలతో తినేవారికి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మధుమేహం,ఊబకాయం లాంటివి అస్సలు దరిచేరవు. ఊబకాయం, డయాబెటిస్ కు కొర్రలతో చెక్ బరువుని తగ్గించడంలో సహాయపడుతుంది. కోలన్ క్యాన్సర్ తో పాటు చాలా రకాల క్యాన్సర్ లను రాకుండా అరికడుతుంది .రక్తంలో చక్కెర స్థాయిలను అరికడుతుంది .ఈ కొర్రలను ఏ వయస్సు వారు అయినా తినవచ్చు. కొర్రలు రక్త హీనతను తగ్గిస్తాయి. జీర్ణ సమస్యలను తగ్గించటానికి దోహదం చేస్తాయి. అండ్రు కొర్రలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మనం చెప్పుకోవలసిన మరొక ముఖ్యమైన సిరి ధాన్యం అండ్రు కొర్రలు. ఈ అండ్రు కొర్రలను బ్రౌన్ టాప్ మిల్లెట్ అని చెబుతారు. అండ్రు కొర్రలను ఆహారంలో భాగంగా చేసుకుంటే కఫ సంబంధమైన సమస్యలు తగ్గుతాయి. ఇది జీర్ణవ్యవస్థకు ఎంతగానో దోహదం చేస్తుంది. పైల్స్, ఫిస్టులా, హెమరాయిడ్స్, అల్సర్స్ తో పాటు కొన్ని రకాల క్యాన్సర్లను తగ్గించడానికి ఉపయోగపడుతుంది.కీళ్ళ నొప్పులకు చెక్ పెట్టే అండ్రు కొర్రలు అండ్రు కొర్రలు కీళ్లనొప్పులను తగ్గిస్తాయి. మతిమరుపు రాకుండా సహాయం చేస్తాయి. ఎముకలకు బలాన్ని ఇస్తాయి. మధుమేహ వ్యాధిని నియంత్రించడంలో ఇవి కీలకంగా పనిచేస్తాయి.రక్త హీనతను తగ్గించటంలో కీలక భూమిక పోషిస్తాయి. అలాగే జ్వరం, జలుబు వంటి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి.

# మైగ్రేన్ తలనొప్పి వేధిస్తుందా? అయితే ఈ జాగ్రత్తలు తీసుకోండి

మైగ్రేన్ ఇది ఒక విపరీతమైన తలనొప్పి. మైగ్రేన్ తో బాధ పడేవారు మరే ఇతర పనులపైనా ఫోకస్ పెట్టి పని చెయ్యలేరు. అసలు మైగ్రేన్ తలనొప్పి ఎందుకు వస్తుంది? మైగ్రేన్ తలనొప్పి సాధారణంగా ఒకవైపున గుచ్చుకున్నట్టు, కొట్టుకున్నట్టు ఒక రకమైన బాధను కలిగిస్తూ వచ్చే తలనొప్పి. ఏదైనా కాంతిని చూసినా, శబ్దాన్ని విన్నా భరించలేని సున్నితత్వం తో కూడిన తలనొప్పి. వికారం, వాంతులు వంటి లక్షణాలతో కూడినటువంటి తలనొప్పి. మైగ్రేన్ తలనొప్పికి కారణాలు ఎన్నో మైగ్రేన్ తలనొప్పి తో బాధపడే వారికి కళ్ళ చుట్టూ నొప్పి, దృష్టిలో మార్పులు కూడా చోటు చేసుకుంటాయి. ఒత్తిడి వల్ల, నిద్రలేమి సమస్యల వల్ల, హార్మోన్లలో జరిగే మార్పుల వల్ల, జన్యుపరమైన అంశాల వల్ల కూడా మైగ్రేన్ వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ రావడానికి ఇది అని పర్టిక్యులర్ గా కారణాన్ని చెప్పలేము. మైగ్రేన్ దీర్ఘకాలంగా ఉంటే, అది మానసిక ఒత్తిడిని పెంచి పనిసామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మైగ్రేన్ నియంత్రించకపోతే నరాల సమస్యగా మారే అవకాశం



దీర్ఘకాలిక మైగ్రేన్ గల వ్యక్తులు తరచుగా మానసిక, శారీరక అనారోగ్యానికి గురవుతారు. మైగ్రేన్ నియంత్రించకపోతే, అది నరాల సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది. ఈ తలనొప్పికి తగినంత నీరు తాగకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం, మితిమీరిన కాఫీ లేదా ఆల్కహాల్ తీసుకోవడం వంటి అనేక కారణాలు కూడా ఉంటాయి. స్మోకింగ్, బహుళ రకాల రసాయనాలతో తయారైన ప్రాసెస్డ్ ఫుడ్ కూడా మైగ్రేన్ తలనొప్పికి కారణం అవుతుంది. ఆహారపు జాగ్రత్తలు మైగ్రేన్ ఉన్నవారు గ్లుటెన్, ప్రాసెస్డ్ ఫుడ్, ఆల్కహాల్, కాఫీ, చాక్లెట్, ఎక్కువ ఉప్పు, కారంగా ఉండే ఆహారం ఎక్కువ తినకూడదు. బదులుగా ఆకుకూరలు, పండ్లు,కూరగాయలు తీసుకోవాలి తగినంత నీరు, పొటాషియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. తరచుగా ఆహారాన్ని మానేయకుండా ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యానం లంచ్ ,అలాగే రాత్రికి పళ్ళు తింటే మైగ్రేన్‌ను తగ్గించే అవకాశం ఉంది అయితే వెంటనే వీటిని తినండి! మైగ్రేన్ నివారణ మార్గాలు నియంత్రిత జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం, సమయానికి నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించడం వంటి మార్పులు మైగ్రేన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ యోగాసనాలు, ధ్యానం చేయడం వల్ల మైగ్రేన్ తీవ్రత తగ్గే అవకాశం ఉంది. ఎక్కువ నీరు తాగడం,తొందరగా జీర్ణం అయ్యే తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిది , రాత్రి సమయంలో ఆలస్యం చేయకుండా తొందరగా భోజనం చేసే తగినంత విశ్రాంతి తీసుకోవడం కూడా మైగ్రేన్ ను తగ్గించడానికి దోహదం చేస్తుంది.




# కేతిక రాంగ్ టైమ్ లో అడుగుపెట్టిందా?



పూరీ జగన్నాధ్ కొడుకు పూరీ ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కేతిక శర్మ ఆ సినిమా డిజాస్టర్ గా నిలవడంతో పెద్దగా హైప్ తెచ్చుకోలేకపోయింది. కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. ఇవన్నీ చూస్తుంటే కేతిక ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన టైమ్ కరెక్ట్ కాదనిపిస్తోంది. నాలుగేళ్లుగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఒక్కటి కూడా సక్సెస్ ఇవ్వకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆఖరికి కేతిక రీసెంట్ గా రాబిన్‌హుడ్ సినిమాలో చేసిన ఐటెమ్ సాంగ్ కూడా ఆమెకు కోరుకున్న సక్సెస్ ను ఇచ్చి, తన కెరీర్ కు బ్రేక్ ఇవ్వలేకపోయింది.రొమాంటిక్ సినిమా తర్వాత కేతిక, నాగశౌర్యతో కలిసి చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్ తో కలిసి చేసిన రంగ రంగ వైభవంగా కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లుగా నిలిచాయి. దీంతో తన ఆశలన్నీ ఆమె కెరీర్లోనే నటించిన బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ అయిన బ్రో సినిమాపై పెట్టుకుంటే ఆ సినిమా కూడా తన ఆశలపై నీళ్లు చల్లుతూ బాక్సాఫీస్ వద్ద ఫెయిలైంది. బ్రో సినిమా తర్వాత టాలీవుడ్ దర్శకనిర్మాతలు కేతికను పట్టించుకోవడం మానేశారు. హీరోయిన్ గా పాత్రలు తగ్గిపోవడంతో కేతిక రాబిన్‌హుడ్ లో ఐటెమ్ సాంగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సాంగ్ చేసింది. ఆ సాంగ్ లోని కేతిక బోల్డ్ మూవ్స్ సోషల్ మీడియాలో కాంట్రవర్సీ అయినప్పటికీ, ఆ సెన్సేషనల్ సాంగ్ కూడా అమ్మడి కెరీర్ కు ఏ మాత్రం ఉపయోగపడలేకపోయింది. ప్రస్తుతం కేతికే చేతిలో ఒకే ఒక్క సినిమా ఉంది. అదే సింగిల్. శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న ఈ సినిమాతో అయినా కేతిక హిట్ అందుకుంటేనే కేతికకు తర్వాత సినిమా అవకాశాలు దక్కుతాయి. అందుకే సింగిల్ పైనే కేతిక తన ఆశలన్నింటినీ పెట్టుకుంది. మరి సింగిల్ సినిమా కేతిక ఆశలను ఏ మేరకు నెరవేరుస్తుందో చూడాలి.



# స్టార్ క్యాస్టింగ్ ను వృధా చేశారుగా!

నెట్‌ఫ్లిక్స్ లో టెస్ట్ అనే సినిమా రిలీజైన సంగతి తెలిసిందే. మాధవన్, సిద్ధార్థ్, నయనతార, మీరా జాస్మిన్ లాంటి భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా రిలీజ్ కు ముందు సినిమాపై మంచి అంచనాలే ఉన్నాయి. కానీ ఇప్పుడా సినిమాకు ఆడియన్స్ నుంచి ఆశించిన ఫలితం రావడం లేదు. టెస్ట్ చూసిన ఏ ఒక్కరూ సినిమాపై సంతృప్తిగా లేరు. అంత భారీ క్యాస్టింగ్ ను పెట్టుకుని ఇలాంటి సినిమానా తీసేది అని టెస్ట్ చూసిన ప్రతీ ఒక్కరూ పెదవి విరుస్తున్నారు. రిలీజ్ కు ముందు ఈ సినిమాకు మేకర్స్ భారీగా ప్రమోషన్స్ కూడా చేయలేదు. సినిమా రిలీజయ్యాక మౌత్ టాక్ తోనే టెస్ట్ వండర్స్ క్రియేట్ చేస్తుందని మేకర్స్ భావించారు. మేకర్స్ ఊహించిన వండర్స్ చేయకపోగా ఆడియన్స్ ఈ మూవీ చూశాక అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతారతో పాటూ మరో ఇద్దరు టాలెంటెడ్ యాక్టర్లు ఉన్నారు. ఎంత మంచి స్టార్ క్యాస్టింగ్ ఉన్నప్పటికీ సినిమాలో కంటెంట్ లేకపోతే ఈ రోజుల్లో ఆడియన్స్ సినిమా చూసే పరిస్థితులు లేవు. గతంలో మాధవన్- సిద్ధార్థ్ కలయికలో రంగ్ దే బసంతి సినిమా వచ్చింది. ఆ సినిమా సూపర్ హిట్ గా నిలవడంతో పాటూ కల్ట్ స్టేటస్ ను కూడా దక్కించుకోవడంతో టెస్ట్ కూడా అలాంటి మ్యాజిక్ ఏదైనా చేస్తుందని అందరూ ఆశించారు. కానీ అదేమీ జరగలేదు. నటీనటుల పెర్ఫార్మెన్స్ ఎంత బావున్నప్పటికీ మంచి కథ, కథనం లేకపోతే ఆడియన్స్ సినిమాను చూడలేరు. దానికి తోడు కథ సడెన్ గా ఎందుకు ఎండ్ అవుతుందో అర్థం అవదు. ఇలా




ఒకటి కాదు, టెస్ట్ చూశాక ఒక్కొక్కరు ఒక్కో కామెంట్ చేస్తూ సినిమాపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నటీనటులు ఎంత కష్టపడి సినిమాను పైకి లేపుదామన్నా రైటింగ్ సరిగా లేనప్పుడు వాళ్ల కష్టం బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. సినిమాకు టెస్ట్ అని మంచి పేరే పెట్టారు కాకపోతే ఆ టెస్ట్ సినిమా చూసిన ఆడియన్స్ సహనానికి అని నెటిజన్లు సినిమాపై కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా టెస్ట్ మూవీ మంచి స్టార్ క్యాస్ట్ ను వేస్ట్ చేసిందనేది మాత్రం ఒప్పుకోవాల్సిన వాస్తవం.

# ఇలాంటి వాదనలను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు



లాపాటా లేడీస్ .. 2025- ఆస్కార్ బరిలో పోటీకి నిలిచిన చిత్రమిది. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ సతీమణి, ప్రముఖ దర్శకురాలు కిరణ్ రావు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆస్కార్ బరిలో విన్ కొట్టకపోయినా ఈ సినిమా మీడియాలో పెద్ద చర్చగా మారింది. గత కొద్దిరోజులుగా ఈ సినిమా కథాంశాన్ని ఓ అరబిక్ చిత్రం నుంచి కాపీ కొట్టారని ప్రచారం సాగుతోంది. అందుకు సంబంధించిన ఓ వీడియో కూడా వైరల్ అయింది. తాజాగా ఈ ఆరోపణలను లాపాటా లేడీస్ రచయిత బిప్లాబ్ గోస్వామి కొట్టి పారేసారు. ఈ సినిమా కథ, సంభాషణలు, పాత్రలు, సన్నివేశాలు అన్నీ సంవత్సరాల తరబడి పరిశోధించి నిజాయితీగా రాసుకున్న తర్వాతే పుట్టాయని గోస్వామి అన్నారు. ఇటీవలి కాపీరైట్ ఆరోపణలను ఆయన గట్టిగా ఖండించారు. ఈ చిత్రం 2019 అరబిక్ షార్ట్ ఫిల్మ్ బుర్కా సిటీతో పోలికలను కలిగి ఉందనే వాదనలను కొట్టి పడేసారు. గోస్వామి తన స్క్రిప్ట్ కు సంబంధించిన డాక్యుమెంట్ రుజువును సమర్పించారు. వివాదం తలెత్తడానికి కొన్ని సంవత్సరాల ముందే ఈ కథను రూపొందించి, రచయితల సంఘంలో రిజిస్టర్ చేసామని చెప్పారు.ఆస్కార్ బరిలో పోటీపడిన 'లాపాటా లేడీస్' వీడియోని, బుర్కా సిటీ సన్నివేశాలతో పోల్చుతూ..సోషల్ మీడియాలో ఒక క్లిప్ వైరల అయ్యాక అసలు వివాదం మొదలైంది. రెండు కథలు కూడా బురఖా ధరించడం వల్ల వధువులు మారిపోవడం అనే కాన్సెప్టును ఎంచుకోవడంతో సారూప్యతల్ని చూసారు. కొందరు నెటిజనులు 'లాపాటా లేడీస్' చిత్రాన్ని ఒరిజినల్ మూవీ కాదని ఆస్కార్స్ కి పోటీపడటం సరికాదని మూవీ విశ్వసనీయతను ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ఒక లేఖలో రచయిత గోస్వామి ఆరోపణలను నేరుగా ఖండించారు. "మా కథ, పాత్రలు, సంభాషణలు 100 శాతం ఒరిజినల్" అని రాశారు. లాపాటా లేడీస్ స్క్రీన్‌ప్లే చాలా సంవత్సరాల సమయం తీసుకుని అభివృద్ధి చేసాము. 3 జూలై 2014న 'టూ బ్రైడ్స్ విత్ ది స్క్రీన్‌రైటర్స్ చాలా కాలం ముందు ఇది జరిగిందని తెలిపారు. తన వాదనను బలపరచుకోవడానికి రచయిత రిజిస్ట్రేషన్ పత్రాలను సాక్ష్యంగా విడుదల చేశారు. కాపీ ఆరోపణలు నిరాధారమైనవి అని అన్నారు.

# ఎయిర్ పోర్ట్ లో అక్కినేని కొత్త కపుల్.. స్పెషల్ టూర్?



టాలీవుడ్ ప్రముఖ కాంపౌండ్ అక్కినేని ఫ్యామిలీలో వరుసగా పెళ్లి బాజాలు మోగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది చివర్లో నాగచైతన్య, శోభిత వివాహం ఘనంగా జరగ్గా.. ఇప్పుడు అఖిల్ పెళ్లి త్వరలోనే జరగనుంది. కొద్ది రోజుల క్రితం జైనాబ్ రవ్జీతో అఖిల్ నిశ్చితార్థం జరిగినట్లు అక్కినేని ఫ్యామిలీ మెంబర్స్ నెట్టింట ప్రకటించారు. కానీ అఖిల్ పెళ్లి డేట్ అనౌన్స్మెంట్ ఇంకా రాలేదు. 2025లోనే జరుగుతుందని నాగార్జున చెప్పినా.. తేదీ విషయంలో క్లారిటీ ఇవ్వలేదు. దీంతో మ్యారేజ్ మూమెంట్స్ చూసేందుకు అక్కినేని ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అయితే ఎంగేజ్మెంట్ కు చెందినవి కాకుండా అప్పుడప్పుడు కాబోయే భార్యతో అఖిల్ పిక్స్.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో జంటగా అఖిల్, జైనాబ్ రవ్జీ కలిసి కనిపించారు. మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో ఉన్న ఇద్దరూ.. ఒకరి చేయి మరొకరు పట్టుకుని నడుస్తున్న పిక్స్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. దీంతో పెయిర్ సూపర్ గా ఉందని నెటిజన్లు చెబుతున్నారు. పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నట్లు కనిపిస్తుందని అంటున్నారు. త్వరలోనే మ్యారేజ్ డేట్ అనౌన్స్ చేస్తారని అంచనా వేస్తున్నారు. పెళ్లి కళ వచ్చేసింది బాలా అంటూ కామెంట్లు పెడుతున్నారు. అదే సమయంలో అఖిల్ బర్త్ డే రేపే. దీంతో కాబోయే భార్యతో కలిసి బర్త్ డే సెలబ్రేషన్స్ జరుపుకునేందుకు అఖిల్ వెళ్లుతున్నారని చెబుతున్నారు. మంచి ప్లేస్ సెలెక్ట్ చేసుకుని ఉంటారని అంటున్నారు. ఇక అఖిల్ కెరీర్ విషయానికొస్తే.. చివరగా ఏజెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా దారుణంగా నిరాశపరిచింది. విమర్శలు కూడా వచ్చాయి. ఏజెంట్ తర్వాత అఖిల్ కొత్త ప్రాజెక్ట్ పై అనౌన్స్మెంట్ ఇప్పటివరకు రాలేదు. కానీ రేపు ఆ సినిమాకు వినరో భాగ్యము విష్ణు కథ ఫేమ్ మురళీ కిషోర్ దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. లెనిన్ అనే టైటిల్ ను ఇప్పటికే ఫిక్స్ చేశారని సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో మూవీ రూపొందనుందని వినికిడి. అయితే అఖిల్ కొత్త మూవీ అప్డేట్ కోసం ఇంకొన్ని గంటలపాటు వెయిట్ చేయాల్సిందే.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**